అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 256 | 28-10-2025 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## తక్కువ వ్యయంతో ప్రాణహిత

# చేవెళ్ల పునరుద్ధరణ

- భూసేకరణ సగం మేరకు తగ్గే అవకాశం
- ప్రతి ఒక్క పంప్ హౌస్ 30 మెగావాట్ల సామర్థ్యం
- డీపీఆర్ కోసం సర్వేలు మళ్లీ ప్రారంభిస్తాం
- ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షా






ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుని తక్కువ వ్యయంతో పునరుద్ధరించేలా తమ ప్రభుత్వం ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో నీటిపారుదల ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి ఉత్తమ్ దిశానిర్దేశర చేశారు. సుందిల్లా లింక్ ద్వారా కొత్త అలైన్‌మెంట్‌తో 10 నుంచి 12 శాతం వ్యయం తగ్గే అవకాశం ఉందని వివరించారు. భూసేకరణ సగం మేరకు తగ్గే అవకాశం ఉందని తెలిపారు.

వార్త 2లో



## డిజిటల్ అరెస్ట్‌లపై సుప్రీం ఆందోళన

ప్రణాళిక రూపొందించాలని సిబిఐకి ఆదేశం

డిజిటల్ అరెస్టులపై సిబిఐ దర్యాప్తుల జరగాల్సి ఉందన్న అభిప్రాయాన్ని సుప్రీం పేర్కొంది. వరుసగా జరుగుతోన్న సైబర్ నేరాల కారణంగా పలువురు ఆర్థికంగా దోపిడీకి గురవుతున్నారు.

వార్త 2లో




## మైనార్టీలను మోసం

# చేసిన కాంగ్రెస్

- బిజెపి స్కూల్లో శిక్షణ పొందిన రేవంత్
- బిఆర్ఎస్ హయాంలోనే వారికి మేలు జరిగింది
- మేమూ కొన్ని పొరపాట్లు చేసినా.. మేలు చేశాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి

వివరాలు 2లో..

రాష్ట్రంలో మైనార్టీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ మైనారిటీలను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మైనార్టీల కోసం రూ.4 వేల కోట్ల బ్జడెట్ పెడతామని చెప్పి ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. తాము కూడా కొన్ని కొన్ని పొరపాట్లు చేసి ఉంటే చేసుండొచ్చు కానీ.. ఇండియాలో మైనార్టీలకు కేసీఆర్ చేసినన్ని పనులు ఇంకెవరూ చేయలేదని కొనియాడారు. హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో సోమవారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మైనారిటీ నేతల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

## డిజిటల్ అరెస్ట్‌లపై అవగాహన కలిగించాలి

- అత్యంత భయంకరమైన ప్రమాదంగా గుర్తించాలి
- ఐపిఎస్ ప్రొబెషనర్లతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ప్రజలను చైతన్యం చేయడంతోనే డిజిటల్ అరెస్ట్ ముప్పును ఛేదించవచ్చని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఇందుకు పోలీస్ శాఖ చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.



2



## చిరంజీవి డీప్‌ఫేక్ కేసు

దర్యాప్తు చేపట్టిన నగర పోలీసులు
త్వరలోనే ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేస్తాం
నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ వెల్లడి

వార్త 2లో

## దేశవ్యాప్తంగా ఓటర్ల

# జాబితా సవరణ

- త్వరలో ఎన్నికలు జరుగున్న రాష్ట్రాల్లో నిర్వహణ
- కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్




న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

దేశవ్యాప్తంగా ఎన్నికల జాబితాలలో సవరణలను చేపట్టనున్నట్టు కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ప్రకటించారు. తొలిదశ బీహార్‌లో విజయవంతంగా ముగిసిందని మలిదశ త్వరలో ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాల్లో నిర్వహిస్తామని అన్నారు. సోమవారంనాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ వివరాలను సీఈసీ వెల్లడించారు. రెండో విడతలో 9 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాలు ఉంటాయని చెప్పారు. వీటిలో పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయి. వివిధ రాష్ట్రాల్లోని ఓటర్ల జాబితాను నవీకరించడం, ధృవీకరించడం, అనర్హులైన ఓటర్లను తొలగించడం, నిజమైన ఓటర్లను మాత్రమే జాబితాలో ఉంచడానికి ఎన్నికల కమిషన్ ఈ పక్రియ చేపడుతోంది.

## బిఆర్ఎస్ చర్చిల్లో ప్రచారం

నిబంధనల ఉల్లఘంనలతో మోసం

ఆధారలతో ఇసికి కాంగ్రెస్ నేతల ఫిర్యాదు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి


బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు పాల్పడుతోందని ఎన్నికల ఆర్వోకు సోమవారం కాంగ్రెస్ ఎమ్మెల్సీలు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే శ్రీగణెశిష్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, మీడియా సెల్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి కంప్లైంట్ చేశారు. కోడ్ ఉల్లంఘనలో భాగంగా చర్చిలకు వెళ్లి ప్రచారం చేస్తున్నట్లు ఆధారాలను ఆర్వోకి అందజేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అభ్యర్థి పేరు, ఫోటోతో కూడిన ఓటర్ స్లిప్స్ పంపిణీ చేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీపై రిటర్నింగ్ ఆఫీసర్‌కి ఫిర్యాదు చేశామని మీడియా సెల్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. చర్చిలలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు ఓటరు పోల్ చిట్టీలను పంచుతూ అడ్డంగా దొరికారని మండిపడ్డారు. ఆధారాలతో సహా రిటర్నింగ్ ఆఫీసర్ కు ఫిర్యాదు చేశామని తెలిపారు. కోడ్ ఉల్లం ఘనకు పాల్పడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థిపై చర్యలు తీసుకోవాలని కోరారు.



## పదేళ్ల పాటు బందిపోట్ల లాగా తెలంగాణ దోపిడీ

బావ, బామ్మర్దుల నస భరించాల్సిన దుస్థితి తెలంగాణ ప్రజలకు పట్టిందంటూ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మండిపడ్డారు.

వార్త 2లో



## మహిళా అధికారులకు మంత్రుల వేధింపులు

వేధింపు మంత్రులను తొలగించండి
అర్ధరాత్రిళ్లు వారిని పిలిపించుకోవడం ఏమిటి
కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడ్డ కేంద్రమంత్రి బండి

2 లో..



వార్త 2లో

## ఆట డ్రైవర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి

- బాకీపడ్డ 24 వేలు ఒక్కొక్కరి ఖాతాలో వేయాలి
- ఆటోడ్రైవర్లకు మద్దతుగా హరీష్ రావు డిమాండ్

# డిజిటల్ అరెస్ట్‌లపై సుప్రీం ఆందోళన

## ప్రణాళిక రూపొందించాలని సిబిఐకి ఆదేశం

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

డిజిటల్ అరెస్టులపై సిబిఐ దర్యాప్తుల జరగాల్సి ఉందన్న అభిప్రాయాన్ని సుప్రీం పేర్కొంది. వరుసగా జరుగుతోన్న సైబర్ నేరాల కారణంగా పలువురు ఆర్థికంగా దోపిడీకి గురవుతున్నారు. దేశవ్యాప్తంగా ఈ కేసుల తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు ఇటీవల వచ్చిన ఓ కేసును సుమోటాగా తీసుకొని విచారణ జరుపుతోంది ఈ నేరాలపై సీబీఐ దర్యాప్తును పర్యవేక్షిస్తానని పేర్కొంది. డిజిటల్ అరెస్టు కారణంగా తాను రూ.కోటి కోల్పోయానని హరియాణాకు చెందిన ఓ వృద్ధ మహిళ వేసిన కేసు నేపథ్యంలో ఈ విచారణ జరుగుతోంది. ఈ సందర్భంగా సీబీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా చేసిన వాదనలను కోర్టు పరిగణనలోకి తీసుకుంది. మయన్మార్, థాయ్‌లాండ్ వంటి ఆఫ్‌షోర్ లొకేషన్ల నుంచి ఇలాంటి కేసులు వెలుగు చూస్తున్నాయని, ఈ కేసుల దర్యాప్తునకు ఒక ప్రణాళికను రూపొందించాలని సీబీఐను ఆదేశించింది. కేంద్ర ఏజెన్సీ దర్యాప్తులో పురోగతిని పరిశీలిస్తామని, దానిని బట్టి అవసరమైన ఆదేశాలను జారీ చేస్తామని పేర్కొంది. అలాగే డిజిటల్ అరెస్టు కేసులకు సంబంధించి వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నమోదైన ఎఫ్ఐఆర్ వివరాలను సమర్పించాలని ఆయా ప్రభుత్వాలకు నోటీసులు ఇచ్చింది.

# చిరంజీవి డీప్‌ఫేక్ కేసు

## దర్యాప్తు చేపట్టిన నగర పోలీసులు

## త్వరలోనే ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేస్తాం

## నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ వెల్లడి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

మెగాస్టార్ చిరంజీవి ఫిర్యాదు చేసిన డీప్‌ఫేక్ కేసులో విచారణ చేస్తున్నట్లు నగర సీపీ సజ్జనార్ తెలిపారు. చిరంజీవి ఫొటోలను అశ్లీలంగా మార్ఫింగ్ చేసిన కేటుగాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. డీప్‌ఫేక్ కేసు విషయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. డీప్‌ఫేక్ మూలాల్లోకి వెళ్లి నిందితులను అరెస్ట్ చేస్తామని చెప్పారు. ఇలాంటి డీప్‌ఫేక్ సెలబ్రిటీల కేసులు పెరిగే అవకాశం ఉందని అన్నారు. దీనిపై త్వరలోనే ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేసి విచారణ చేస్తామని ఆయన వెల్లడించారు. చాదర్‌ఘాట్ కాల్పుల కేసులో కూడా పురోగతి ఉందని స్పష్టం చేశారు. త్వరలో అన్ని వివరాలు వెల్లడిస్తామని సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. మెగాస్టార్ చిరంజీవి ఫొటోలను మార్ఫింగ్ చేసి అశ్లీల వీడియోలుగా మార్చి వెబ్‌సైట్లు, సోషల్ మీడియాలో దుండగులు పోస్ట్ చేశారు. దీంతో అవి వైరల్‌గా మారాయి. దీనిపై ఆయన వెంటనే సీపీ వీసీ సజ్జనార్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం కోర్టను సైతం ఆశ్రయించటంతో న్యాయస్థానం ఆదేశాలతో సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తన పేరును దెబ్బతీసేలా డీప్‌ఫేక్ వీడియోలు రూపొందిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను మెగాస్టార్ చిరంజీవి కోరారు.

# పదేళ్ల పాటు బందిపోట్ల లాగా తెలంగాణ దోపిడీ

## బావా,బామ్మర్దుల తీరుపై మండిపడ్డ అద్దంకి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

బావ, బామ్మర్దుల నస భరించాల్సిన దుస్థితి తెలంగాణ ప్రజలకు పట్టిందంటూ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు అధికారంలో ఉన్న పదేళ్లు బందిపోట్ల లాగా దోచుకున్నారని ఆయన విమర్శించారు. 'బీఆర్ఎస్ నాయకులు ఇంత దిగజారి మాట్లాడతారా? బీఆర్ఎస్ మంత్రులకు సెల్ఫ్ రెస్పెక్ట్ లేకుండే. బీఆర్ఎస్ మంత్రుల్లో వెన్నెముక ఎవరికీ లేకుండే. ముఖ్యమంత్రిపై ఎక్కువ మాట్లాడే దరిద్రులను హెచ్చరిస్తున్నా. ఆటో కార్మికులు చనిపోయిన రోజు బీఆర్ఎస్ నేతలు ఎక్కడ ఉన్నారు? మంత్రి వర్గాన్ని కించపరిచిన వారిపై కార్యాచరణ ప్రకటిస్తాం.' అంటూ అద్దంకి తిట్లదండకం అందుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో పారిపోయిన హరీశ్.. ఇప్పుడు అడ్లూరిని చూసి పారిపోయారని అద్దంకి ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నేతలు అమ్మపాలు తాగి రొమ్ము గుద్దే రకం అంటూ ఆరోపించారు. సొంత మనిషి కవిత.. తనకి అన్యాయం జరిగిందని చెప్పినా పట్టించుకోవడం లేదని అద్దంకి అన్నారు. అప్పుడు బీఆర్ఎస్ ను ప్రజలు గెలిపించడం.. తెలంగాణను దోచుకోవడానికి బీఆర్ఎస్ పార్టీకి లైసెన్స్ ఇచ్చినట్టు అయింది అని అద్దంకి తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ఇక, క్రియాశీల రాజకీయాలకు వస్తాడో లేదో తెలియదంటూ కూడా అద్దంకి కామెంట్ చేశారు.

# డిజిటల్ అరెస్ట్‌లపై అవగాహన కలిగించాలి

## అత్యంత భయంకరమైన ప్రమాదంగా గుర్తించాలి

## ఐపిఎస్ ప్రొబెషనర్లతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

ప్రజలను చైతన్యం చేయడంతోనే డిజిటల్ అరెస్ట్ ముప్పును ఛేదించవచ్చని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఇందుకు పోలీస్ శాఖ చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. రాష్ట్రపతి భవన్‌లో ప్రొబేషనరీ ఐపీఎస్‌లను ఉద్దేశించి ప్రసంగించిన ముర్ము ఈ వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలను బెదిరింపులకు గురి చేస్తూ..భారీ మొత్తంలో డబ్బును కాజేస్తుండడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ అరెస్టును ప్రజలకు ఉన్న అత్యంత భయంకరమైన ప్రమాదాల్లో ఒకటిగా పేర్కొన్నారు. ఇటువంటి వాటిని ఎదుర్కోవాలంటే సైబర్ నేరాలపై ప్రజలకు పోలీసులు సరైన అవగాహన కల్పించాలన్నారు. పోలీసుల పట్ల ప్రజలకు భయం ఉండకూడదని, వారు తమకు రక్షణగా నిలుస్తారనే గౌరవం ఉండాలని పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్లు వీడియో కాల్స్ చేసి..తాము పోలీసులమని బెదిరిస్తారని.. తాము చెప్పినట్లు చేయకపోతే డిజిటల్ అరెస్టు చేస్తామని భయపెడతారని ద్రౌపదీ ముర్ము అన్నారు. ఇటువంటి సమయాల్లో ప్రజలు చాకచక్యంగా వ్యవహరించి పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ డిజిటల్ అరెస్టు ప్రభావం పోలీసు వ్యవస్థపైనా అధికంగా ఉంటుందన్నారు. సైబర్ నేరగాళ్లు పోలీసుల మాదిరి ప్రజలను నమ్మించి మోసం చేయడంతో.. అసలైన పోలీసులు ఎవరనే విషయాన్ని కూడా వారు గ్రహించలేకపోతారన్నారు. దీనిని నివారించాలంటే సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, పోలీసులు నూతన సాంకేతికతపైనా పట్టు సాధించాలని సూచించారు.

# మహిళా అధికారులకు మంత్రుల వేధింపులు

కరీంనగర్,

మహిళా అధికారులను కాంగ్రెస్ మంత్రులు వేధిస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంటికి పిలిచి వార్నింగ్‌లు ఇస్తున్నారని విమర్శించారు. అర్ధరాత్రి మహిళా అధికారులను ఇంటికి పిలిపించుకోవడం ఏమిటని ప్రశ్నల వర్షం కురిపించారు. అలాంటి మంత్రులను కేబినేట్ నుంచి వెంటనే తొలగించాలని అన్నారు. ఈ మేరకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి ఘాటు వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే మహిళల నమ్మకం కోల్పోయిందని ఎద్దేవా చేశారు బండి సంజయ్ కుమార్. సోమవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించిన సందర్భంగా మీడియాతో కేంద్రమంత్రి మాట్లాడారు. మహిళా అధికారులపై కాంగ్రెస్ మంత్రుల వేధింపులపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో పోలీసులకే రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా అధికారులని వేధింపులకి గురిచేసిన ఆ మంత్రులను వెంటనే బర్తరఫ్ చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయని ఆరోపించారు బండి సంజయ్ కుమార్. రౌడీషీటర్లు పోలీసులపై హత్యాయత్నం చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టింపు లేదా..? అని ప్రశ్నించారు. పట్టపగలు గోరక్షకులపై కాల్పులు జరిపితే ఏం చేస్తున్నారు..? అని నిలదీశారు. తప్పు చేసిన రౌడీషీటర్లకు ఎంఐఎం అండగా ఉంటే వారికే వత్తాసు పలుకుతారా..? అన్ని ÷ర్ అయ్యారు.

# తక్కువ వ్యయంతో ప్రాణహిత చేవెళ్ల పునరుద్ధరణ

## భూసేకరణ సగం మేరకు తగ్గే అవకాశం

## ప్రతి ఒక్క పంప్ హౌస్ 30 మెగావాట్ల సామర్థ్యం

## డీపీఆర్ కోసం సర్వేలు మళ్లీ ప్రారంభిస్తాం

## ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షా

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుని తక్కువ వ్యయంతో పునరుద్ధరించేలా తమ ప్రభుత్వం ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో నీటిపారుదల ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి ఉత్తమ్ దిశానిర్దేశర చేశారు. సుందిల్లా లింక్ ద్వారా కొత్త అలైన్‌మెంట్‌తో 10 నుంచి 12 శాతం వ్యయం తగ్గే అవకాశం ఉందని వివరించారు. భూసేకరణ సగం మేరకు తగ్గే అవకాశం ఉందని తెలిపారు. సుమారు రూ.1,500 నుంచి 1,600 కోట్లు ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. కొత్త అలైన్‌మెంట్ సాంకేతికంగా, బలంగా ఉండేలా రూపకల్పన చేస్తున్నామని పేర్కొ?న్నారు. నీటి సరఫరా, పర్యావరణ పరిరక్షణతో సమతౌల్యంగా ప్రాజెక్టు రూపకల్పనపై దృష్టి పెట్టామని వెల్లడించారు. తక్కువ పొడవు ఉన్న కాలువలు, టన్నెల్‌లతో నిర్మాణ వ్యయం తగ్గనుందని వివరించారు. పంప్ హౌస్‌ల సంఖ్య 15 నుంచి 10కి తగ్గే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి ఒక్క పంప్ హౌస్ 30మెగావాట్ల సామర్థ్యం ఉంటుందని స్పష్టం చేశారు.విద్యుత్ వినియోగం తగ్గి,నిర్వహణ సులభతరం కానుందని చెప్పుకొచ్చారు. సుందిల్లా లింక్ ద్వారా ప్రాజెక్టు పర్యావరణపరంగా సానుకూల మార్గంలో ముందుకెళ్లనుందని తెలిపారు. కొత్త డీపీఆర్ కోసం భౌగోళిక, సాంకేతిక, పర్యావరణ సర్వేలు మళ్లీ ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ డీపీఆర్ పూర్తయ్యాక రాష్ట్ర క్యాబినెట్ ముందుకు తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. తుమ్మిడి హట్టి బ్యారేజ్ ఎత్తుపై మహారాష్ట్రతో చర్చలు జరుపుతామని తెలిపారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా 12 లక్షల ఎకరాలకు నీరు, హైదరాబాదుకు తాగునీరు సరఫరా అందించడమ తమ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉద్ఘాటించారు.

# మైనార్టీలను మోసం చేసిన కాంగ్రెస్

## బిజెపి స్కూల్లో శిక్షణ పొందిన రేవంత్

## బిఆర్ఎస్ హయాంలోనే వారికి మేలు జరిగింది

## మేమూ కొన్ని పొరపాట్లు చేసినా..మేలు చేశాం

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి







రాష్ట్రంలో మైనార్టీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ మైనారిటీలను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మైనార్టీల కోసం రూ.4 వేల కోట్ల బ్జడెట్ పెడతామని చెప్పి ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. తాము కూడా కొన్ని కొన్ని పొరపాట్లు చేసి ఉంటే చేసుండొచ్చు కానీ.. ఇండియాలో మైనార్టీలకు కేసీఆర్ చేసినన్ని పనులు ఇంకెవరూ చేయలేదని కొనియాడారు. హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో సోమవారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మైనారిటీ నేతల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. ఈ విషయాన్ని ఇతర రాష్ట్రాల్లో అసదుద్దీన్ ఒవైసీ కూడా చెప్పారు.. కానీ ఇక్కడ చెప్పరని విమర్శించారు. రాష్ట్రంలో నడుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదని.. ఇది కాంగ్రెస్-బీజేపీ కలిసి నడిపిస్తున్న ప్రభుత్వమని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ ఎమ్మెల్యే కానీ, ఎమ్మెల్సీ కానీ లేరని అన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలోనైనా ఒక్క మైనార్టీ లీడర్‌ను కూడా ఎన్నుకోలేదని దుయ్యబట్టారు. షబ్బీర్ అలీ, అజారుద్దీన్ లాంటి వారు కూడా కాంగ్రెస్‌కు కనిపించట్లేదా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఇచ్చినట్లే ఇచ్చి అజారుద్దీన్‌ను పక్కన పెట్టేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రికెట్‌లో అజారుద్దీన్ కట్ షాట్‌లు కొడితే.. ఇక్కడ అజారుద్దీన్‌నే రేవంత్ రెడ్డి కట్ చేసేశారని ÷ర్ అయ్యారు. బుల్డోజర్ రాజ్యం నడవదని యూపీపై రాహుల్ గాంధీ విమర్శించారని.. ఇక్కడ అదే బుల్డోజర్ రాజ్యం నడుస్తుంటే రాహుల్ గాంధీ ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. హైడ్రా గురించి రాహుల్ గాంధీ సైలెంట్‌గా ఉంటారని విమర్శించారు. రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌తో పాటు మరో తొమ్మిది మంది ఎమ్మెల్యే పార్టీ మారారని మండిపడ్డారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను మీరు ఏ పార్టీలో ఉన్నారని వారిని అడగాలని.. వాళ్లు సమాధానం చెప్పలేరని విమర్శించారు. ఇదే విషయంపై కడియం శ్రీహరిని ప్రశ్నిస్తే.. 'ఎక్కడ ఉండాలో అక్కడే ఉన్నా' అని సమాధానం చెప్పారని.. ఇది వాళ్ల పరిస్థితి అంటూ ఎద్దేవా చేశారు. సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలు మోదీ జేబు నింపే సంస్థలని రాహుల్ గాంధీ విమర్శిస్తే.. రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగిస్తారని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి బంధువుకు కేంద్రంలో కాంట్రాక్టులు వస్తాయని.. బదులుగా రేవంత్ రెడ్డి కూడా బీజేపీ నేతలకు లాభం చేకూరుస్తారని ఆరోపించారు. మోదీ తెచ్చిన చట్టాలను బీజేపీ పాలిత రాష్ట్రాలకంటే తొందరగా ఇక్కడ రేవంత్ అమలు చేస్తారని విమర్శించారు. ఇది బడే భాయ్ కోసం రేవంత్ రెడ్డి చేసిన పని అంటూ ఎద్దేవా చేశారు. మహిళలకు ఫ్రీ బస్ అని చెప్పి పురుషులకు టికెట్ రేట్ డబుల్ చేశారని విమర్శించారు. కాంగ్రెస్ మాట తప్పిందని.. రెండేళ్లు అయిపోయాయి.. ఇంకో మూడేళ్లలో కూడా వీళ్లు చేసేది ఏమీ ఉండదని కేటీఆర్ విమర్శించారు. శంషాబాద్‌లో బీఆర్ఎస్ మైనార్టీ నేతలతో జరిగిన సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ షాదీ ముబారక్ వంటి పథకాన్ని ప్రవేశపెట్టారు.. షాదీ ముబారక్ కింద రూ.లక్ష ఇస్తే.. మేం అంతకంటే ఎక్కువ ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని.. మైనార్టీలను కాంగ్రెస్ ఓటు బ్యాంక్‌కుగా చూస్తోందని ఆరోపించారు. మైనార్టీ స్కూళ్లను కేసీఆర్ ప్రారంభించారని.. మైనార్టీ స్కూల్స్‌తో ఎంతో మంది విద్యార్థులు డాక్టర్లు అవుతున్నారన్నారు. నాలుగు ఉన్న మెడికల్ కాలేజీలు కేసీఆర్ 34కు పెంచారాని.. విద్యార్థులకు 20 లక్షల స్కాలర్‌షిప్ ఇచ్చారని.. పదేళ్లలో ఎన్నో పనులు చేశారన్నారు. మోదీ స్కూల్లో చదివానని.. చంద్రబాబు కాలేజీకి వెళ్లానని.. రాహుల్ దగ్గర ఉద్యోగం చేస్తున్నానని రేవంత్ బహిరంగంగానే చెబుతున్నారని.. చౌకీదార్ చోర్ అని రాహుల్ అంటే.. రేవంత్ రెడ్డి కాదు కాదు.. ఆయన నా పెద్దన్న అని చెబుతున్నాడన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలు మోదీ జేబు సంస్థలు అని విమర్శిస్తే.. రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగిస్తారని.. ఒక సంవత్సరం క్రితం పొంగులేటి ఇంటిపై ఈడీకి రైడ్స్ అయ్యాయని.. ఒకటి కాదు రెండు రోజులు రైడ్స్ అయ్యాయని గుర్తు చేశారు. నోట్లు లెక్కపెట్టే మెషిన్‌లను లోపలికి తీసుకెళ్లిన దృశ్యాలు అంతా చూశారని. అంత జరిగిన తర్వాత ఏమైంది.. ఏమీ కాలేదు.. అంతా సైలెంట్ అంటూ విమర్శించారు.

# ఆట డ్రైవర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి

## బాకీపడ్డ 24 వేలు ఒక్కొక్కరి ఖాతాలో వేయాలి

## ఆటోడ్రవర్లకు మద్దతుగా హరీష్ రావు డిమాండ్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్ల పరిస్థితి పూర్తి అధ్వానంగా తయారైందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా ఆటో కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీనీ రేవంత్ రెడ్డి అమలు చేయలేదని మండిపడ్డారు. ఆటో కార్మికులకు బాకీ పడిన రూ.24 వేలు ఎంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడిస్తేనే హామీని నెరవేరుస్తారని చెప్పారు. కోకాపేటలోని తన నివాసం నుంచి ఎర్రగడ్డకు, అక్కడి నుంచి తెలంగాణ భవన్ వరకు హరీశ్ రావు ఆటోలో ప్రయాణించారు. అనంతరం మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు ఆందోళనలో ఉన్నారు. రైతులు, చిరు ఉద్యోగులు, మహిళలు, ఆటో డ్రైవర్లు కావచ్చు.. అందరూ ఆవేదనలో ఉన్నారు. ఆటో డ్రైవర్ల పరిస్థితి మరీ ఆందోళనకరంగా ఉంది. పేరుకి ఉచిత బస్సు అన్నారు, మహిళలకు ఫ్రీ అన్నారు. మొగోళ్ళకి డబల్ టికెట్ కొడుతున్నారు. టికెట్ రేట్లు పెంచి కుటుంబం మీద భారం వేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఐదుసార్లు బస్ చార్జీలు పెంచింది. రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారంలో హైదరాబాద్‌కి వచ్చి సినిమా నటులకంటే ఎక్కువ యాక్టింగ్ చేశారు. చిక్కడపల్లి సెంట్రల్ లైబ్రరీలో మెట్ల మీద కూర్చొని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మొదటి ఏడాది 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశారు. నిరుద్యోగులను వాడుకొని ఓట్లు, డబ్బులు తీసుకొని.. నిరుద్యోగ యువతీ యువకులను వదిలేశారు. నాడు రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చి ఇదే యూసఫ్‌గూడా జూబ్లీహిల్స్‌లో ఆటో ఎక్కి ఆటో కార్మికులకు అరచేతిలో వైకుంఠం చూపించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.12 వేలు ఇస్తామని చెప్పారు. ఆటోనగర్, ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. ఆటోనగర్ అసలే లేదు. ప్రమాద బీమా రూ.10 లక్షలకు పెంచుతామని పత్తా లేదు. ఇస్తామన్న రూ.12 వేలకి దిక్కు లేదు. రాష్ట్రంలో ఉన్న 5 నుంచి 6 లక్షల ఆటోలకు కాంగ్రెస్ పార్టీ ఒక్కొక్క ఆటోకు రూ.24 వేలు బాకీ పడింది. ఆ మొత్తాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు వాటాల కోసం తన్నుకుంటున్నారు. వాటికోసం పైసలు ఉన్నాయి. కానీ ఆటో కార్మికులకు నెలకు రూ.1000 ఇవ్వడానికి లేవా?. రేవంత్ రెడ్డి నెల నెల మూటలు మోస్తూ ఢిల్లీకి కప్పం కడుతున్నాడు. ఆటో డ్రైవర్లు అంటే ఎందుకు అంత చిన్న చూపు. లక్ష కోట్లతో మూసీ సుందరీకరణ చేస్తున్నాం, లక్ష కోట్లతో ఫోర్త్ సిటీ నిర్మిస్తానంటున్నావు. కానీ ఆటో డ్రైవర్లకు నెలకు రూ.1000 ఇవ్వలేవా రేవంత్ రెడ్డి అంటూ ప్రశ్నించారు. మరోసారి రాహుల్ గాంధీ హైదరాబాద్ వస్తే శంషాబాద్‌లో ఆటోలతో నిరసన తెలుపుతాం. రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆటో కార్మికుల బాధ తెలవాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఆటోల నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. వెంటనే బాకీ పడ్డ రూ.24 వేలు ప్రతి ఆటో డ్రైవర్‌కి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రూ.3 లక్షలు ఫీజు పెంచితే మద్యం టెండర్లపై రూ.3 వేల కోట్లు ప్రభుత్వానికి వచ్చాయి. అందులో నుంచి రూ.1500 కోట్లు ఆటో కార్మికులకు ఇచ్చి వారిని కాపాడాలని డిమాండ్ చేచేశారు. ఇప్పటివరకు 161 మంది ఆటో కార్మికులు చనిపోయారు. ఆ కుటుంబాలు రోడ్డున పడ్డాయి. చనిపోయిన ఆటో డ్రైవర్ కుటుంబానికి ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున ఇవ్వాలన్నారు. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. తప్పకుండా మిమ్మల్ని కాపాడుకుంటాం. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఆటో కార్మికులు ఎక్కడ ఉన్నా కాంగ్రెస్‌ని ఓడించేలా పనిచేయండని పిలుపునిచ్చారు.

# దిగివస్తున్న బంగారం ధరలు

## రూ. 1140 మేర తగ్గుదల నమోదు



**హైదరాబాద్,**

ఊహించినట్టుగానే సోమవారం ట్రేడింగ్ ప్రారంభంలోనే బంగారం ధరలు మరింతగా తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్‌లల్లో పసిడి ధరల తగ్గుదల, అమెరికా-చైనా వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం, డాలర్ బలపడుతుండటం వెరసి మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో నేడు ట్రేడింగ్ మొదట్లో పసిడి ధరలు తగ్గాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ప్రస్తుతం 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర గతంతో పోలిస్తే రూ. 1140 మేర తగ్గి రూ. 1,24,480కు చేరుకుంది. 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1050 మేర తగ్గి రూ.1,14,100 వద్ద తచ్చాడుతోంది. హైదరాబాద్, విజయవాడ నగరాల్లో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి అంతర్జాతీయ మార్కెట్‌లల్లో కూడా పసిడి ధరలు తిరోగమనంలో పయనిస్తున్నాయి. ఔన్స్ బంగారం (24 క్యారెట్) స్పాట్ ధర రూ.0.7 శాతం మేర క్షీణించి 4,082.77 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. డిసెంబర్ గోల్డ్ ఫ్యూచర్స్ ధర కూడా 1 శాతం మేర తగ్గి 4,095.80 డాలర్ల వద్ద కొనసాగుతోంది. నేటి ట్రేడింగ్ ముగిసే సమయానికి ధరలు మరింత తగ్గే ఛాన్సుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.అమెరికా, చైనా మధ్య సానుకూల వాతావరణంలో వాణిజ్య చర్చలు జరుగు తుండటంతో సురక్షిత పెట్టుబడి సాధనాలైన పసిడి, వెండికి డిమాండ్ తగ్గుతోందని నిపుణులు చెబుతున్నారు. ప్రామాణిక వడ్డీ రేట్ల కోత విషయంలో ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు తీసుకునే నిర్ణయం గురించి మార్కెట్ వర్గాలు ఎదురుచూస్తున్నాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం కాస్త నెమ్మదించంతో కేంద్ర బ్యాంకు ఫెడరల్ రిజర్వ్.. వడ్డీ రేట్లల్లో 25 బేసిస్ పాయింట్ల మేర కోత విధించే అవకాశం ఉంది. యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ జపాన్ మాత్రం వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించే అవకాశం ఉంది.

# ఢిల్లీలో రోజురోజుకూ క్షీణిస్తున్న గాలి నాణ్యత

## తీవ్రమైన వాయుకాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు

## ఆస్పత్రుల్లో పెరుగుతున్న శ్వాసకోస కేసులు

**న్యూఢిల్లీ,**

: దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకూ క్షీణిస్తోంది. గాలి నాణ్యత సూచీ ప్రమాదకర స్థాయిలో నమోదవుతోంది. సోమవారం ఉదయం ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో వాయు నాణ్యత సూచిక 315గా నమోదైంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న డేటా ప్రకారం.. అశోక్ విహార్‌లో అత్యధికంగా ఏక్యూఐ 416గా నమోదైంది. ఆ తర్వాత గౌతమ్ పురి వద్ద 415, ఆనంద్ విహార్ వద్ద 366గా గాలి నాణ్యత సూచీ ఉంది. గణెళిశ్‌పూర్ వద్ద 318, జీటీబీ నగర్‌లో 302, కశ్మీర్ గేట్ ఐఎస్‌బీటీ ప్రాంతంలో 298, యమూర్ విహార్‌లో 287గా ఏక్యూఐ నమోదైంది. రాత్రికి ఒకటి లేదా రెండు చోట్ల తేలికపాటి వర్షం పడే అవకాశం ఉందని ఢిల్లీ ఆర్‌ఎమ్‌సీ అంచనా వేసింది. తీవ్రమైన వాయుకాలుష్యంతో ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనారోగ్యం బారిన పడుతున్నారు. ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్, ఫరీదాబాద్, ఘజియాబాద్‌లోని ఆసుపత్రుల్లో రోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. శ్వాసకోశ, ఛాతీలో నొప్పి, దగ్గు, గొంతు నొప్పి వంటి సమస్యలతో స్థానికులు ఆసుపత్రులకు వస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రిసెర్చ్ నివేదిక ప్రకారం.. గాలి నాణ్యత 447కు పడిపోవడం అంటే దాన్ని తీవ్ర వాయు కాలుష్యంగా పరిగణించ వచ్చు.



ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 0-100 మధ్య ఉంటే గాలి నాణ్యత బాగా ఉండి, కాలుష్యం లేదని, ఒఖిఎ 100-200 మధ్య ఉంటే గాలి నాణ్యత మధ్యస్తంగా ఉందని అర్థం. గాలి నాణ్యత అధ్వాన్నంగా ఉందని, ఒఖిఎ 300-400 మధ్య ఉంటే గాలి నాణ్యత మరింత అధ్వాన్నంగా ఉందని, ఒఖిఎ 400-500 మధ్య ఉంటే కాలుష్యం తీవ్ర స్థాయిలో ఉందని అర్థం చేసుకోవచ్చు. ఈ నెల 29న ఢిల్లీలో మొదటిసారిగా కృత్రిమ వర్షాన్ని కురిపించేందుకు ఏర్పాట్లు చేశామని సీఎం రేఖా గుప్తా వెల్లడించారు. బురాయ్‌లో ప్రయోగాత్మక పరీక్ష విజయవంతమైందన్నారు. ఐఐటీ-కాన్పూర్ సహకారంతో ఢిల్లీ ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రాజెక్ట్‌కు ఐఎండీ, ఐఐటీఎమ్-పుణె తోడ్పాటును అందిస్తున్నాయి. దీపావళి తర్వాత పొగ మంచు సీజన్‌లో కాలుష్య కణాలను తగ్గించడానికి వాయువ్య ఢిల్లీలో అయిదు చోట్ల ఈ కృత్రిమ వర్షం కురిపించనున్నారు. ఇందుకోసం డీజీసీపీ అనుమతి పొందారు. సిల్వర్ అయోడైడ్ లేదా సోడియం క్లోరైడ్ లాంటి పదార్థాలను మేఘాల్లోకి విడుదల చేయడం ద్వారా కృత్రిమ వర్షాన్ని కురిపిస్తారు. ఈ వర్షం కారణంగా రాజధాని ప్రాంతంలో గాలి నాణ్యత మెరుగుపడే అవకాశం ఉంది.

# కార్తీక సోమవారంతో శైవాలయాల్లో భక్తుల రద్దీ


## వేకువ జామునే పుణ్యస్నానాలతో ఆలయాలకు చేరిక

## పాదగయ క్షేత్రానికి పోటెత్తిన భక్తులు



**కాకినాడ,**

:కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా పంచారామ క్షేత్రాల్లో భక్తుల ర ద్దీ పెరిగింది. ఉదయం నుంచే పరమేశ్వరుడికి అభిషేకాలు జరిపారు. కాకినాడ జిల్లా పిఠాపురం పాదగయ క్షేత్రంలో శ్రీ ఉమా కుక్కుటేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తజనం పోటెత్తారు. తెల్లవారుజాము నుండి పాదగయ పుష్కరినిలో పవిత్ర స్నానమాచరించి.. కార్తీక దీపాలు వెలిగిస్తూ.. ప్రత్యేక పూజలు చేస్తున్నారు. పాదగయ క్షేత్రంలో కార్తీక మాస మొదటి సోమవార వైభవం.. పండుగ వాతావరణాన్ని తలపిస్తోంది. కాకినాడ జిల్లా పిఠాపురం మండలంలోని పాదగయ క్షేత్రం, త్రిగయా క్షేత్రాల్లో ముఖ్యమైనదిగా ప్రసిద్ధి చెందిన పవిత్ర స్థలం. ఇక్కడి శ్రీ ఉమా కుక్కుటేశ్వర స్వామి ఆలయం, శ్రీ పురుహూతికా దేవి శక్తిపీఠంతో కలిసి ఉన్న ఈ పుణ్యక్షేత్రాన్ని అత్యంత



పవిత్రమైన ప్రాంతంగా స్థానిక భక్తజనం నమ్ముతారు. ఈ ఆలయం శ్రీ గురు దత్తాత్రేయ స్వామి ప్రథమ అవతారమైన శ్రీపాద శ్రీవల్లభ మహారాజు జన్మభూమిగా కూడా ప్రసిద్ధి. పురాణాల ప్రకారం, గయాసురుడి యజ్ఞాన్ని కుక్కుట (కోడి) రూపంలో భంగం చేసిన శివుడు ఇక్కడ కుక్కుటేశ్వరుడిగా స్థిరపడ్డారని ప్రతీతి. తెల్లని లింగస్వరూపంలో దర్శనమిచ్చే స్వామివారు, పితృముక్తి కోసం భక్తులకు మొదటి గయాగా ప్రసిద్ధి చెందారు. కార్తీక మాసం మొదటి సోమవారంసందర్భంగా, ఈ పవిత్ర క్షేత్రం భక్తులతో అలరారుతోంది. తెల్లవారుజాము నుండే పాదగయ పుష్కరిణిలో పవిత్ర స్నానం చేసిన భక్తజనం, కార్తీక దీపాలు వెలిగించి స్వామివారికి ప్రత్యేక పూజలు అర్పిస్తున్నారు. ఈ కార్తీక మాసం శివకేశవులకు అత్యంత ప్రీతికరమైనదని పురాణాలు చెబుతున్నాయి. సూర్యోదయానికి ముందు నిద్రలేచి, నదీ స్నానం చేసి, మహామృత్యుంజయ మంత్రాలు జపించడం, ఆవునేతి లేదా నువ్వుల నూనెతో దీపారాధన చేయడం వంటి ఈ నియమాలు పాటించినవారు పుణ్యఫలం పొందుతారని పండితులు చెబుతున్నారు. పాదగయ పుష్కరిణి ప్రాంతంలో ఇప్పుడు దేవదీపాల జ్యోతి, 'హర మహాదేవ' గానాలు, భక్తుల భక్తిభావనలు కలిసి ఒక దైవిక వాతావరణం కనిపిస్తోంది.

# దూసుకొస్తున్న మొంథా తుఫాన్

## సిఎం చంద్రబాబుకు ప్రధాని మోడీ ఫోన్

## అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ

## లోకేశ్‌కు ప్రధాని కార్యాలయంతో సమన్వయ బాధ్యతలు

## మంత్రులు అధికారులతో సమీక్షించిన చంద్రబాబు

**అమరావతి,**








మొంథా తుఫాన్ రాష్ట్రం వైపు దూసుకొస్తోంది. ఏపీ సీఎం చంద్రబాబుకు ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. మొంథా తుపాను ప్రభావం నేపథ్యంలో పలు అంశాలపై సీఎంతో ప్రధాని చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ముందస్తు చర్యలను మోదీకి చంద్రబాబు వివరించారు. అనంతరం ఆర్టీజీఎస్‌లో మంత్రులు లోకేశ్, అనిత, సీఎస్ విజయానంద్, ఇతర ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రధాని కార్యాలయంతో సమన్వయం చేసుకోవాలని మంత్రి లోకేశ్‌కు సీఎం సూచించారు. ప్రతి గంటకూ తుపాను కదలికలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాలు, వరదలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలి. కాల్వ గట్లు పటిష్ఠం చేసి పంటలకు నష్టం జరగకుండా చూడాలి. వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలి. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. దీంతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం అన్ని విధాలుగా చర్యలు చేపట్టింది. ఇక మొంథా తుఫాన్ ప్రభావంపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో ప్రధాని నరేంద్ర మోడీ ఫోన్లో మాట్లాడారు. కేంద్ర సాయం పూర్తి స్థాయిలో ఉంటుందని ప్రధాని హామీ ఇచ్చారు. ఇక మొంథా తుఫాను ప్రభావంపై సచివాలయం నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. తుఫానుపై ఆర్టీజీఎస్‌లో మంత్రులు, అధికారులతో చర్చించారు. ప్రతీ గంటకు తుఫాన్ కదలికలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వర్షాలు, వరదలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. కాలువ గట్లు పటిష్టం చేసి పంట నష్టం జరగకుండా చూడాలని అధికారులకు చెప్పారు. ఈ సమీక్షలో మంత్రులు లోకేష్, అనిత, సీఎస్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రోవైపు ప్రస్తుతం కాకినాడకు 680 కి.మీ దూరంలో ఉన్న మొంథా తుఫాన్.. 16 కి.మీ వేగంతో తీరాన్ని సమీపిస్తోంది. దీని ప్రభావంతో కృష్ణా జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, పల్నాడు, పశ్చిమ గోదావరి జిల్లాలకు భారీ వర్షాలు పడనున్నాయి. మంగళవారం రాత్రికి తుఫాన్ తీరాన్ని తాకే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

# మొంథా తుఫాన్ ప్రభావం

## పలుచోట్ల కురుస్తున్న వర్షాలు

## ఆయా జిల్లాల్లో పాఠశాలలకు సెలవులు

**అమరావతి,**

మొంథా తుఫాన్ దూసుకొస్తున్న వేళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు చోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో పలు జిల్లాల్లోని పాఠశాలలకు, కాలేజీలకు అధికారులు సెలవులు ప్రకటించారు. తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో విశాఖ జిల్లాలో సోమవారం,మంగళవారం రెండు రోజుల పాటు విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ హరేందిర ప్రసాద్ తెలిపారు. జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనకాపల్లి జిల్లాలో కూడా కలెక్టర్ విజయ కృష్ణన్ మూడు రోజులు సెలవులు ప్రకటించారు. మొంథా తుఫాన్ ప్రభావం దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలకు అక్టోబర్ 27, 28, 29 తేదీల్లో సెలవు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల అన్ని విద్యాసంస్థలను మూసివేసినట్లు పేర్కొన్నారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించి ఎవరైనా విద్యా సంస్థలను తెరిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ విజయ కృష్ణన్ హెచ్చరించారు. మరోవైపు.. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వర్షాల కారణంగా నదులు, వాగులు, వంకలు, కాలువలు పొంగిపొర్లు తున్నాయి. సోమశిల డ్యాంలో 70÷ఒఅలు, కండలేరు జలాశయంలో 60÷ఒఅలకు నీరు చేరుకుంది. వెయ్యి హెక్టార్లలో పంటలు నీటి మునిగాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తుఫాన్ ప్రభావంతో చేపల వేట, చేనేత పనులు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో ఎలాంటి విపత్తులు ఎదురైనా సిద్ధంగా ఉండాలని అధికారులకి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశించారు. ఈ మేరకు అధికార యంత్రాంగాన్ని కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్పీ అజిత వేజెండ్ల ఎప్పటికప్పుడు అలర్ట్ చేస్తున్నారు

# విశాఖలో జోరుగా తుఫాన్ వర్షం

## తాండవ జలాశయంలో పెరిగిన నీటిమట్టం

**విశాఖపట్నం,**

మొంథా తుపాను ప్రభావంతో విశాఖ నగరంలో భారీ వర్షం కురుస్తోంది. పలు చోట్ల ఈదురుగాలులు వీస్తున్నాయి. కైలాసపురంలో గాలుల ప్రభావానికి చెట్లు విరిగిపడ్డాయి. పలు చోట్ల రోడ్డుపైకి వరదనీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. చెట్లు, విద్యుత్ స్తంభాల కింద ఉండొద్దని జీవీఎంసీ అధికారులు ప్రజలను సూచించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి తుపాను పరిస్థితిని ప్రత్యేకాధికారి అజయ్‌జైన్ పర్యవేక్షిస్తున్నారు. ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులపై ఆయన ఆరా తీశారు. కొండవాలు ప్రాంతాల్లో ప్రజలను స్థానిక అధికారుల ద్వారా అప్రమత్తం చేయాలని సూచించారు. మరోవైపు అనకాపల్లి జిల్లాలోని పలు జలాశయాల వద్ద అధికారులు హైఅలర్ట్ ప్రకటించారు. తాండవ, రైవాడ, కోనాం, పెద్దేరు జలాశయాల వద్ద ఏఈలతో కూడిన బృందం 24 గంటలూ విధుల్లో ఉండేలా ఆదేశాలు జారీ చేశారు. తాండవ జలాశయంలో నీటిమట్టం పెరగడంతో గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అనకాపల్లి జిల్లాలోని పలు తీర ప్రాంత గ్రామాల్లో అధికారులు హై అలర్ట్ ప్రకటించారు. పాయకరావుపేట నియోజకవర్గంలోని రేవు పోలవరం, బంగారంపేట, బోయపాడు, రాజయ్యపేట, పెంటకోట, పాల్మన్‌పేట తదితర చోట్ల మత్స్యకారులను వేటకు వెళ్లకుండా మెరైన్ అధికారులు ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. తీర ప్రాంతాలకు పర్యాటకులు రావద్దన్నారు. తీర ప్రాంతంలో సోమవారం ఉదయం నుంచి జల్లులతో కూడిన వర్షం కురుస్తోంది. తుపాను కారణంగా పెంటకోట, పాల్మన్‌పేట తీరాల్లో అలలు ఎగసిపడుతున్నాయి. పాయకరావుపేట పరిధిలో ఉన్న తాండవ రిజర్వాయర్ నుంచి 310 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. తాండవ పరివాహక ప్రాంతాలైన కోటనందూరు, నాతవరం, పాయకరావుపేట పట్టణ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నీటిపారుదలశాఖ అధికారులు సూచించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

## ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు మాజీ మంత్రి హరీష్ రావు క్షమాపణలు చెప్పాలి: ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి



హైదరాబాద్ అక్షర కలం

మాజీ మంత్రి బిఆర్ఎస్ సిద్దిపేట్ ఎమ్మెల్యే హరీష్ రావు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు క్షమాపణలు చెప్పాలని ఓయూ జెఏసి చైర్మన్ కొత్తపల్లి తిరుపతి డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే హరీష్ రావు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ క్యాబినెట్ ను అవమానపరుస్తూ మాట్లాడడం అత్యంత బాధాకరమని కొత్తపల్లి తిరుపతి మండిపడ్డారు. క్యాబినెట్ అంశాలను బహిరంగంగా చర్చిద్దాం అంబేద్కర్ విగ్రహం దగ్గరికి రమ్మని ఎమ్మెల్యే హరీష్ రావుకు ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరు లక్ష్మణ్ సవాల్ విసిరారు.చర్చకు రాకుండా హరీష్ రావు వారి ఎమ్మెల్యేను పంపిస్తామని చెప్పడం సిగ్గుమాలిన చర్య అని అభిప్రాయపడ్డారు. బంజారాహిల్స్ మినిస్టర్ వసతి గృహంలో మంత్రి అడ్డూర్ లక్ష్మణ్ మీడియా సమావేశంలో కొత్తపల్లి తిరుపతి పాల్గొని మంత్రికి మద్దతు తెలిపారు.ఓయూ జేఏసీ మరియు బహుజన విద్యార్థి సంఘాల నాయకులు మద్దతు తెలిపారు.

## ఈ వానాకాలం ధాన్యం సేకరణలో భాగంగా సూర్యాపేట జిల్లాలో ఇప్పటివరకు 274 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

సూర్యాపేట అక్షరకలం

సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తో కలిసి ధాన్యం సేకరణ,పత్తి,మొక్క జొన్న కొనుగోళ్ల పై అన్ని జిల్లాల కలెక్టర్లు,సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రానున్న రెండు, మూడు రోజులు మొంత తుఫాన్ ప్రభావం సూర్యాపేట జిల్లాలో తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం జరిగిందని, క్షేత్రస్థాయిలో గ్రామపంచాయతీ వరకు తుఫాను అప్రమత్తం చేశామని తెలిపారు. వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలలో దాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో భాగంగా రైతులు టార్పాలిన్లను కప్పి ఉంచేలా అవగాహన కల్పించామని ,ఈ రెండు రోజులపాటు ఎలాంటి వరి కోతలు చేయవద్దని విజ్ఞప్తి చేశామని, అలాగే తుఫాను తీవ్రత వల్ల ఎలాంటి నష్టం జరగకుండా ఉండేలా ప్రజలను అప్రమత్తం చేసినట్లు కలెక్టర్ తెలిపారు . అంతకు ముందు రాష్ట్ర పౌరసరఫరాలు ,నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ మొంత తుఫాన్ వల్ల ధాన్యం, మొక్కజొన్న, పత్తి రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని, ఈ మేరకు జిల్లా యంత్రాంగాలు పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. తుఫాన్ వల్ల రైతులకు ఎలాంటి నష్టం జరగకూడదని, అన్ని జిల్లాలలో నిర్దేశించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలన్ని ప్రారంభం కావాలని, ఈ రెండు, మూడు రోజులు వర్షాలను దృష్టిలో ఉంచుకొని రైతులు వరి కోతలు లేకుండా ఉండేలా అవగాహన కల్పించాలని, అన్ని కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లు డ్రయ్యర్లు, దాన్యం శుభ్రపరిచే యంత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని ,ఎక్కడైనా మౌలిక సదుపాయాలకు ఇబ్బంది ఉంటే తమ దృష్టికి తేవాలని, ధాన్యం సేకరణ సజావుగా నిర్వహించేలా రైతులు ఇబ్బందులు పడకుండా రాబోయే 45 రోజులు అప్రమత్తంగా ఉండేలా చూడాలని కోరారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ మొంత తుఫాను కొమరం భీమ్ ,ములుగు, భూపాలపల్లి ,కొత్తగూడెం, సూర్యాపేట జిల్లాలలో తీవ్ర ప్రభావం చూపించనుందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని తుఫాను తగ్గేవరకు రైతులు వరి కోతలకు వెళ్లవద్దని చెప్పాలని అన్నారు .కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలని, రైతులు నష్టపోకుండా చూడాలని ,అలాగే మొక్కజొన్న, పత్తి కొనుగోళ్లు కూడా ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని చెప్పారు. ధాన్యంతో పాటు, పత్తి, మొక్కజొన్న తేమ శాతాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని, ఇతర రాష్ట్రానికి చెందిన పక్క జిల్లాల నుండి ధాన్యాన్ని అమ్మడానికి వీలు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇందుకుగాను క్రాప్ కటింగ్ ఆధారంగా ఆధార్ లింకుతో పక్కగా అమలు చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పలు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్ లు, మండల వ్యవసాయ అధికారులతో వెబ్ ఎక్స్ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ రానున్న రెండు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరికల నైపధ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో టార్పాళ్ళు సిద్ధంగా ఉంచుకోవాలని, ధాన్యం తడవకుండా చూసుకోవాలని, పి పి సి సెంటర్ కు వచ్చిన కాంటాలు అయిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని, కాంటాలు కాని వాటిని టార్పాలిన్ ల తో కప్పి ఉంచి తడవకుండా చూడాలని, రేపు, ఎల్లుండి ఆర్డీవోలు తాసిల్దార్ లు క్షేత్రస్థాయిలో పరిశీలించి పిపిసి సెంటర్లను తనిఖీ చేయాలని ఎక్కడ కూడ ధాన్యం తడిసినట్లు తమ దృష్టికి రాకూడదని, అలాగే పత్తి కూడా తడవకుండా చూడాలని, కొన్నిచోట్ల సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు తెరిపించాలని, ప్రతి సిసిఐ కేంద్రాలకు వచ్చినప్పుడు తేమ శాతం 8 నుంచి 12% ఉండేటట్లు చూసుకోవాలని పక్క రాష్ట్రాల నుంచి వరి ధాన్యం మన జిల్లాలోకి రాకుండా అంతరాష్ట్ర చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయాలని వాటిని ఆర్డీవోలు, పోలీస్ సిబ్బంది పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు. జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు అదనపు కలెక్టర్ కె సీతారామారావు, డీఎస్ఓ మోహన్ బాబు, సివిల్ సప్లై మేనేజర్ రాము, డీఏవో శ్రీధర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వర్ శర్మ, డి సి ఓ పద్మ, ఏపీ డి సురేష్, సివిల్ సప్లై అసిస్టెంట్ మేనేజర్ బెనర్జీ, ఏఎస్ఓ శ్రీనివాసరెడ్డి, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.



# ఔట్సోర్సింగ్ కు ఆధార్

### ఏజెన్సీల అక్రమాలకు చెక్.!
### ఆధార్ ఇవ్వకుంటే
### వేతనాలు బంద్
### ఈనెల నుంచే అమలు
### ఆగమేఘాలపై ఆధార్ అనుసంధానం
### నల్లగొండ జిల్లాలో 33 డిపార్ట్ మెంట్ లలో పనిచేస్తున్న 1860 మంది ఉద్యోగులు
### గత 25వ తేదీ నాటికి ముగిసిన గడువు

అక్షరకలం నల్గొండ

ఔట్సోర్సింగ్ ఏజెన్సీల అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కార్యాచరణకు దిగింది. ఔట్సోర్సింగ్ ద్వారా విధుల్లో చేరిన ఉద్యోగుల వివరాలను ఆధార్ తో అనుసంధానం చేశారు. ఈ ప్రక్రియ గత 25వ తేదీన రాత్రి 12 గంటల వరకు కొనసాగింది. దీని ద్వారా క్షేత్రస్థాయిలో పనిచేయకుండానే రికార్డుల్లో చూపే వారికి అందే వేతనాలు నిలిచిపోనున్నాయి. ఔట్సోర్సింగ్ ఏజెన్సీలు ఉద్యోగులను నియమించకుండానే రికార్డుల్లో చూపిస్తూ.. లేని ఉద్యోగుల పేరిట వేతనాలు దండుకుంటున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తాయి. వాస్తవానికి పనిచేసే ఉద్యోగుల కంటే ఎక్కువ మందిని రికార్డుల్లో చూపిస్తూ జీతాలు పొందుతున్నట్లు ఇటీవల సెక్రటేరియట్ లో జరిగిన తనిఖీల్లో వెలుగుచూసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు దిగింది. ఔట్ సోరిసింగ్ ఉద్యోగుల ఆధార్ కార్డులను తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఆధార్ వివరాలు నమోదు చేసిన వారికే ఈ నెల



వేతనాలు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో జిల్లా వ్యాప్తంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఆధార్ కార్డులను అనుసంధానం చేశారు. అయితే ఇంకా ఎంతమంది సిబ్బంది ఆధార్ కార్డ్ ను అనుసంధానం చేయాల్సి ఉందో తేలాల్సి ఉంది. ఒకవేళ ఆధార్ కార్డును అనుసంధానం చేయకపోతే వారికి నవంబర్ నెలలో వేతనాలు నిలిచిపోనున్నాయి.

### ఔట్సోర్సింగ్ ఏజెన్సీల అక్రమాలు...

నల్గొండ జిల్లాలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, నర్సింగ్, మెడికల్ కాలేజీలు, ప్రాంతీయ వైద్యశాల, రెవెన్యూ, జిల్లా సంక్షేమ శాఖ, మున్సిపల్, డీఆర్డీవో, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, జెడ్పీ, డీపీఆర్వో, మిషన్ భగీరథ, పౌరసరఫరాలశాఖ, మార్కెటింగ్ ఆఫీస్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, మైనింగ్, సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, మున్సిపాలిటీలు, మెక్మా, ట్రెజరీ కార్యాలయంలు, ఫిషరీస్, సర్వే ల్యాండ్ రికార్డ్, ఇంకా మరికొన్ని మొత్తం 36 ప్రభుత్వ కార్యాలయాలలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. కనీస వేతన చట్టం ప్రకారం ఔట్ సోర్సింగ్ ఉద్యోగికి రూ.18వేలు ఇవ్వాల్సి ఉండగా.. ఆయా ప్రభుత్వ శాఖలను బట్టి రూ.12వేల నుంచి రూ.15వేల వరకు ఇస్తూ.. మిగతా సొమ్మును సదరు ఏజెన్సీ నిర్వాహకులు నొక్కేస్తున్నారు. ప్రభుత్వం ద్వారా ఆయా సంస్థలకు రెగ్యులర్ గా వేతనాలు చెల్లిస్తున్నా ఉద్యోగులకు సరిగ్గా ఇవ్వడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఎవరైనా గట్టిగా నిలదీసి అడిగితే ఉద్యోగాల్లోంచి తొలగిస్తున్నారు. తక్కువ వేతనంతోనే వెట్టిచాకిరీ చేస్తున్నా ఉద్యోగ భద్రత కరువైంది.

### మహిళా ఉద్యోగులకు ఇబ్బందులు....

ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న మహిళలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. పెళ్లి కాక ముందు పుట్టింటి పేరు, తండ్రి పేర్లు ఉన్నాయి. పెళ్లయిన తర్వాత భర్త పేరు, అత్తారింటి పేరు నమోదు కావాల్సి ఉంది. ఆధార్ కార్డుల్లో అప్డేట్ కాకపోవడంతో కొన్ని ఇబ్బందులు తప్ప లేదు. ఆన్లైన్లో పెళ్లికి ముందు వివరాలను నమోదు చేస్తే.. పెళ్లి తరువాత వివరాలతో ఉద్యోగంలో నమోదై ఉంటే ఆన్ లైన్ తీసుకో లేదు. దింతో ఏ ఆధార్ కార్డు ఉంటే ఆ వివరాలనే ఆన్లైన్ లో నమోదు చేశారు.

### ఆధార్ కార్డుతో అనుసంధానం...

ప్రభుత్వ ఉద్యోగులకు ఐడీకార్డు, సర్వీసు బుక్కు, సబ్ ట్రెజరీ ఆఫీస్ లో రికార్డులు ఉంటాయి. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో తాజాగా ఆధార్ కార్డులతో అనుసంధానం చేశారు. ఉద్యోగుల వేతనాల కోసం బిల్లులను 25వ తేదీలోగా సబ్ ట్రెజరీలకు పంపిస్తారు. కానీ ప్రభుత్వం ఆధార్ కార్డు జిరాక్స్ తో సహా వివరాలు ఇవ్వాలని స్పష్టం చేయడంతో ఆయా ఏజెన్సీలు ఆధార్ కార్డులను సకాలంలో ఇవ్వకుంటే.. నవంబరులో వేతనాలు రావని చెబుతున్నారు. ఇంతకాలం బోగస్ ఉద్యోగుల పేరిట వేతనాలు పొందిన ఔట్సోర్సింగ్ ఏజెన్సీల్లో గుబులు పుట్టింది. అధికారులు చెప్పిన లెక్కల ప్రకారం నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 33 ప్రభుత్వ శాఖల్లో 1860 మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారు.

## విద్యార్థులకు పూర్తి స్థాయిలో సదుపాయాల కల్పన

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 27:



ప్రభుత్వం విద్యార్థుల సౌకర్యార్థం అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ ప్రాంతంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మధ్యాహ్నం భోజనంలో పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని, ఈ క్రమంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించిందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులలో పాఠ్యాంశాలు బోధించి వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 27:



దేశంలో, సంస్థలో నెలకొన్న అవినీతిని నిర్మూలించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లాలోని సింగరేణి మందమర్రి ఏరియా కాసీపేట 1 గని మేనేజర్ డి సతీష్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ లు తెలిపారు. సోమవారం కాసీపేట 1 గనిపై సోమవారం నిర్వహించిన విజిలెన్స్ వారోత్సవాల కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజిలెన్స్ సమగ్రత ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సతీష్ మల్లేష్ లు మాట్లాడుతూ, కేంద్ర విజిలెన్స్ కమిషన్ ఆదేశాల మేరకు దేశంలోని అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తుండగా, అందులో భాగంగా సింగరేణిలో సైతం విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉద్యోగులలో, సామాన్య ప్రజలలో, సంస్థ భాగస్వాములలో పారదర్శకత, నిజాయితీ, మంచి నైతిక ప్రవర్తన వంటి వాటి ప్రాముఖ్యత గురించి అవగాహన తీసుకురావడానికి విజిలెన్స్ మన అందరి ఉమ్మడి బాధ్యత అనే నినాదంతో ఈ సంవత్సరం కేంద్ర విజిలెన్స్ విభాగం అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తుందన్నారు. అవినీతికి వ్యతిరేకంగా అందరి భాగస్వామ్యంతో చేపట్టే ఈ కార్యక్రమాలలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు ప్రధానమైనమని, దీంతో అవినీతి వ్యతిరేక పోరాటాన్ని ప్రచారం చేయడానికి వీలు కలుగుతుందన్నారు. లంచం మొదలగు వాటి నిర్మించాల్సిన అవసరం నేటి సమాజంలో ఎంతైనా ఉందని, అదేవిధంగా పరిపాలనలో నీతి, పారదర్శకత ఆవశ్యకత గురించి అందరిలో అవగాహన తీసుకురావడానికి విజిలెన్స్ వారోత్సవాలను ప్రముఖ భూమిక పోషిస్తాయని తెలిపారు. ఉద్యోగులందరూ చురుకైన భాగస్వామ్య మద్దతుతో సింగరేణిలో అవినీతి నిర్మూలించడానికి విజిలెన్స్ విభాగం ఎల్లవేళలా ప్రయత్నిస్తుందని తెలిపారు. ఉద్యోగులందరూ విజిలెన్స్ వారోత్సవాల్లో భాగస్వాములై, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గని రక్షణ అధికారి నిఖిల్ అయ్యర్, వెంటిలేషన్ అధికారి హిమాలయ, ఇంజనీర్, సర్వే అధికారి, సంక్షేమ అధికారి, ఓవర్ మెన్ మురళి, ఏఐటియుసి అసిస్టెంట్ పిట్ కార్యదర్శి పార్వతీ సురేష్, ఆదే రవీందర్, గని అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.


## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

### రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 27:

రాష్ట్రంలో వరి ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అదనపు కలెక్టర్లు, జిల్లా పౌరసరఫరాలు, వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి, రవాణా శాఖల అధికారులతో వరి ధాన్యం, పత్తి కొనుగోలు, అకాల వర్షాల కారణంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ, తుఫాను వల్ల అకాల వర్షాల నేపథ్యంలో వరి ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని, ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు అవసరం మేరకు సమకూర్చాలని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి మాట్లాడుతూ, తుఫాను తీవ్రత అధికంగా ఉన్నందున అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తుఫాను తీవ్రత తగ్గేవరకు హార్వెస్టింగ్ ప్రక్రియ నిలిపి వేయాలని, హార్వెస్టింగ్ చేసిన ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రైతులు నష్టపోకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పత్తి కొనుగోలు కపాస్ కిసాన్ యాప్ ద్వారా చేయడం జరుగుతుందని, ఈ యాప్ లో కౌలు రైతులు కూడా సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల సహాయంతో వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. వరి ధాన్యం, పత్తి రైతులు తేమ శాతం నిబంధనల ప్రకారం ఉండేలా చూసుకోవాలని, తేమ శాతాన్ని పెంచాలని కేంద్రానికి విజ్ఞప్తి చేయడం జరుగుతుందని తెలిపారు. సరిహద్దు జిల్లాల వారు అప్రమత్తంగా ఉండాలని, బయట రాష్ట్రాల నుండి వచ్చే వరి ధాన్యం, సోయాబీన్, కందులు, పెసలు అక్రమ రవాణా జరగకుండా పర్యవేక్షించాలని తెలిపారు. రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ రవీంద్ర మాట్లాడుతూ, రాష్ట్రంలో అన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, వర్షాల దృష్ట్యా ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయలు అదనంగా అందించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలను, కవర్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ మాట్లాడుతూ, పత్తి కొనుగోలు ప్రక్రియ కొరకు చర్యలు చేపట్టాలని, కపాస్ కిసాన్ యాప్ లో రైతుల వివరాలు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటిస్తూ పత్తి కొనుగోలు చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వరి ధాన్యం, పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కనీస మౌలిక వసతులు కల్పించడంతో పాటు ప్యాడి క్లీనర్లు, టార్పాలిన్లు, ఇతర సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 301 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సిసిఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు కొరకు పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## ఆసీస్?పై రోహిత్, విరాట్ విధ్వంసం

భారత స్టార్? బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్? కోహ్లీ ఆస్ట్రేలియాతో మూడో వన్డేలో అరుదైన రికార్డులు సాధించారు. వన్డేల్లో అత్యధిక పరుగులు సాధించిన రెండో బ్యాటర్?గా కింగ్ కోహ్లీ రికార్డు నెలకొల్పాడు. మరోవైపు సెంచరీతో అదరగొట్టిన రోహిత్? శర్మ తన కెరీర్?లో 50 అంతర్జాతీయ శతకాలు పూర్తి చేశాడు. దీంతో ఆస్ట్రేలియా నిర్దేశించిన 238 పరుగుల లక్ష్యాన్ని భారత్ ఈజీగా ఛేదించింది. ఈ క్రమంలోనే కోహ్లీ- రోహిత్? శర్మ అనేక రికార్డులు తమ బద్దలుకొట్టారు. సెంచరీతో అదరగొట్టిన రోహిత్? శర్మకు ఓవరాల్‌గా ఇది 50వ శతకం. వన్డేల్లో అతడికిది 33వ సెంచరీ. ఈ క్రమంలోనే భారత్? తరపున ఇంటర్నేషనల్ కెరీర్?లో అత్యధిక సెంచరీలు బాదిన మూడో బ్యాటర్?గా నిలిచాడు. అతడి కంటే ముందు సచిన టెండూల్కర్? (100), కోహ్లీ (82) ఉన్నారు. ఇంకా ఆస్ట్రేలియాలో పర్యటిస్తూ ఆ జట్టుపై ఎక్కువ సెంచరీలు (6) చేసిన బ్యాటర్?గానూ రోహిత్ శర్మ రికార్డ్ కొట్టాడు. ఆ తర్వాతి స్థానంలో విరాట్ కోహ్లీ (5 సెంచరీలు) ఉన్నాడు. వీటితో పాటు వన్డేల్లో వందో క్యాచ్? సైతం అందుకున్నాడు. ఈ




మ్యాచ్?లో రోహిత్ శర్మ 105 బంతుల్లోనే సెంచరీ చేసి, 125 బంతుల్లో 121 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.భారత్? తరఫున పురుషుల వన్డేల్లో సెంచరీ చేసిన రెండో అతి పెద్ద వయస్కుడిగా రోహిత్ నిలిచాడు. ఇవాళ్టికి రోహిత్ వయసు 38 ఏళ్ల 178 రోజులు. ఈ లిస్ట్?లో సచిన్ టాప్?లో ఉన్నాడు. అతడు 2012లో బంగ్లాదేశ్‌పై 38 ఏళ్ల 327 రోజుల వయసులో సెంచరీ చేశాడు. వరల్డ్?వైడ్?గా వన్డేల్లో సెంచరీ చేసిన అతి పెద్ద వయస్కుడిగా రికార్డ్ ఖుర్రామ్



ఖాన్ (%ఖూజు%) పేరిట ఉంది. అతడు 43 ఏళ్ల 162 రోజుల్లో ఈ ఘనత సాధించాడు.ఇక ఈ మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ సాధించిన విరాట్ కోహ్లీ వన్డేల్లో రెండో అత్యధిక పరుగుల వీరుడిగా నిలిచాడు. ఇంతకుముందు మూడోస్థానంలో ఉన్న కోహ్లీ, ఈ మ్యాచ్‌లో కుమార సంగక్కరను (14234 పరుగులు) దాటాడు. కోహ్లీ కంటే ముందు 18426 పరుగులతో సచిన్ తెందూల్కర్ తొలిస్థానంలో ఉన్నాడు. సిడ్నీ వన్డేలో విరాట్ కోహ్లీ 56 బంతుల్లో తన హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 81 బంతుల్లో 74 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.

## వన్డేల్లో సరికొత్త చరిత్ర సృష్టించిన కోహ్లీ

భారత క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ వన్డే క్రికెట్ చరిత్రలో మరో అరుదైన మైలురాయిని అధిగమించాడు. ఆస్ట్రేలియాతో సిడ్నీలో జరిగిన మూడో వన్డేలో అద్భుతమైన హాఫ్ సెంచరీ నమోదు చేసిన కోహ్లీ, శ్రీలంక మాజీ కెప్టెన్ కుమార సంగక్కర రికార్డును బద్దలు కొట్టి వన్డే చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో రెండో స్థానానికి చేరుకున్నాడు. ఈ ఘనత సాధించడం ద్వారా కోహ్లీ తన ఆరాధ్యదైవం సచిన్ టెండూల్కర్ తర్వాత నిలిచిన ఏకైక ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. ఆస్ట్రేలియాతో జరిగిన ఆఖరి వన్డేలో మెరుపు హాఫ్ సెంచరీ సాధించడం ద్వారా విరాట్ కోహ్లీ.. శ్రీలంక దిగ్గజం కుమార సంగక్కర పేరిట ఉన్న అత్యధిక పరుగుల రికార్డును అధిగమించాడు. ఈ మ్యాచ్‌కు ముందు కోహ్లీ సంగక్కర రికార్డును బ్రేక్ చేయడానికి 54 పరుగులు చేయాల్సి వచ్చింది. కుమార సంగక్కర 404 వన్డేల్లో 14,234 పరుగులు చేశాడు. కోహ్లీ తన 293వ వన్డే ఇన్నింగ్స్‌లోనే 14,255లి పరుగులు చేసి రెండో స్థానాన్ని దక్కించుకున్నాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతను అజేయంగా 74 పరుగులు చేసి, భారత్‌కు 9 వికెట్ల విజయాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించాడు. వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాళ్ల జాబితాలో కోహ్లీ ఇప్పుడు తన ఆరాధ్యదైవం సచిన్ టెండూల్కర్ వెనకే నిలిచాడు. సచిన్ టెండూల్కర్ 452 ఇన్నింగ్స్‌లలో 18,426 పరుగులతో అగ్రస్థానంలో ఉన్నాడు. కోహ్లీ సాధించిన ఈ రికార్డుకు అతని అద్భుతమైన యావరేజ్ బలం. వన్డే చరిత్రలో అత్యధిక పరుగులు సాధించిన టాప్ 10



బ్యాటర్లలో 50 కంటే ఎక్కువ సగటు (దాదాపు 57.69) ఉన్న ఏకైక ఆటగాడు కోహ్లీ కావడం విశేషం. సచిన్ సగటు 44.83గా ఉంది. వన్డేలు, టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లను కలిపి పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అత్యధిక పరుగులు సాధించిన బ్యాటర్ల జాబితాలో కూడా కోహ్లీ తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకున్నాడు.ఈ ప్రదర్శనతో కోహ్లీ వన్డే ఫార్మాట్‌లో 75వ హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. అంతేకాకుండా, ఆస్ట్రేలియాపై వన్డేలలో 2500 పరుగులు పూర్తి చేసుకున్నాడు. రోహిత్ శర్మతో కలిసి 168 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి భారత్ విజయాన్ని సులభతరం చేశాడు. తన కెరీర్ చివర్లో ఉన్నప్పటికీ, కోహ్లీ తన ఆరాధ్యదైవం సచిన్ టెండూల్కర్ తర్వాత స్థానంలో నిలిచి తన వన్డే కెరీర్‌ను ముగించే అవకాశం ఉంది.

## అద్భుతమైన క్యాచ్ పట్టిన శ్రేయస్ అయ్యర్

సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో శనివారం ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో భారత వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఫీల్డింగ్‌లో అద్భుతమైన క్యాచ్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు. బ్యాక్‌వర్డ్ పాయింట్ నుంచి వెనక్కి పరుగెత్తుకుంటూ వెళ్లిన అయ్యర్, సమయానికి సరిగ్గా గాల్లోకి ఎగిరి, పూర్తిగా చాచి బంతిని అందుకున్నాడు. హర్షిత్ రాణా బౌలింగ్‌లో ఆస్ట్రేలియా బ్యాటర్ మాథ్యూ కేరీ (24) ని అవుట్ చేసిన ఈ క్యాచ్ మ్యాచ్‌కే హైలైట్. అయితే, బంతిని పట్టిన వెంటనే అతను ఎడమ వైపున పడటంతో, ఎడమ తుంటికి గాయం కావడంతో చికిత్స కోసం మైదానాన్ని వీడాల్సి వచ్చింది. సిడ్నీలో ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో, చివరి వన్డేలో భారత వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ చేసిన ఫీల్డింగ్ ప్రయత్నం అభిమానులను ఆకట్టుకుంది. కానీ అదే అతనికి ఇబ్బంది కలిగించింది. బ్యాక్‌వర్డ్ పాయింట్‌లో ఫీల్డింగ్ చేస్తున్న అయ్యర్, గాల్లో వెనక్కి వెళ్తున్న బంతిని



అందుకోవడానికి పూర్తి వేగంతో పరిగెత్తాడు. గాల్లోకి ఎగిరి క్యాచ్‌ను అందుకున్నాడు. బంతి కొద్దిగా చేజారినా దానిని పట్టగలిగాడు. దురదృష్టవశాత్తూ, క్యాచ్ పట్టిన తర్వాత అతను తన ఎడమ వైపున ఇబ్బందికరంగా ల్యాండ్ అయ్యాడు. ఈ కారణంగా అతనికి ఎడమ తుంటికి



గాయం అవ్వడంతో చికిత్స కోసం వెంటనే మైదానాన్ని విడిచిపెట్టాడు. హర్షిత్ రాణా బౌలింగ్‌లో ఆస్ట్రేలియా బ్యాటర్ మాథ్యూ కేరీ (24) ని అవుట్ చేయడానికి ఈ క్యాచ్ దోహదపడింది. శుభమాన్ గిల్ కెప్టెన్‌గా ఎదిగిన తర్వాత, ఇటీవల భారత వన్డే వైస్ కెప్టెన్‌గా నియమితుడైన అయ్యర్ మంచి ఫామ్‌లో ఉన్నాడు. అంతకుముందు వన్డేలో అయ్యర్ 61 పరుగుల కీలక ఇన్నింగ్స్ ఆడాడు. రోహిత్ శర్మ (73) తో కలిసి 118 పరుగుల భాగస్వామ్యాన్ని పంచుకున్నాడు. బ్యాట్‌తోనే కాకుండా ఫీల్డింగ్‌లో కూడా అయ్యర్ జట్టుకు ఎంత విలువైన ఆటగాడో ఈ ప్రదర్శన చాటి చెప్పింది. తొలి రెండు వన్డేలు గెలిచి ఆస్ట్రేలియా ఇప్పటికే సిరీస్‌ను 2-0 తేడాతో గెలుచుకుంది కాబట్టి, మూడో వన్డే నామమాత్రపు మ్యాచ్. ఈ సిరీస్‌లో భారత్ టాప్ ఆర్డర్ మరోసారి నిరాశపరిచింది.

## ఆసీస్‌పై వన్డేల్లో రోహిత్ 33వ సెంచరీ

ఆస్ట్రేలియాతో సిడ్నీ వేదికగా జరిగిన మూడో వన్డేలో టీమిండియా మాజీ కెప్టెన్ హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ బ్యాట్‌తో విధ్వంసం సృష్టించాడు. 237 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రోహిత్ శర్మ అద్భుతమైన, మ్యాచ్ విన్నింగ్ సెంచరీ నమోదు చేశాడు. ఈ సెంచరీతో వన్డే క్రికెట్‌లో తన 33వ సెంచరీ పూర్తి చేసుకున్న రోహిత్, అంతర్జాతీయ క్రికెట్‌లో మొత్తం 50 సెంచరీల మైలురాయిని చేరుకోవడం విశేషం. అతని మెరుపు ఇన్నింగ్స్‌తో భారత్ విజయం దిశగా సునాయాసంగా దూసుకెళ్లింది. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా సిడ్నీ వేదికగా జరిగిన



మూడో వన్డేలో రోహిత్ శర్మ అద్భుత ప్రదర్శన చేశాడు. ఆసీస్ నిర్దేశించిన 237 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో, హిట్‌మ్యాన్ టీమ్‌ఇండియాకు బలమైన పునాది వేశాడు. ఈ మ్యాచ్‌లో అతను 105బంతుల్లో మెరుపు సెంచరీ నమోదు చేశాడు. రోహిత్ శర్మ తన ఇన్నింగ్స్‌లో 11 బౌండరీలు, 2 భారీ సిక్సర్లు కొట్టాడు. అతని మ్యాచ్ విన్నింగ్ సెంచరీ కారణంగా భారత జట్టు విజయం దిశగా సునాయాసంగా పయనించింది. ఈ సెంచరీతో రోహిత్ శర్మ ఒక అరుదైన ఘనతను అందుకున్నాడు. ఇది వన్డే క్రికెట్‌లో రోహిత్ శర్మకు 33వ సెంచరీ. అంతర్జాతీయ క్రికెట్ ఫార్మాట్లలో (టెస్ట్, వన్డే, %టీ20) కలిపి రోహిత్ ఖాతాలో ఇప్పుడు మొత్తం 50 సెంచరీలు నమోదయ్యాయి. భారత్ తరఫున అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు బాదిన బ్యాట్స్‌మెన్లలో రోహిత్ శర్మ ఒకరు.అంతర్జాతీయ క్రికెట్‌లో 50 సెంచరీల మైలురాయిని చేరుకోవడం ద్వారా రోహిత్ శర్మ.. సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ వంటి భారత దిగ్గజాల సరసన చేరాడు. అతని ఈ ప్రదర్శన భారత క్రికెట్‌లో అతని స్థానాన్ని మరింత పటిష్టం చేసింది. ఈ మ్యాచ్‌లో సాధించిన విజయం, రోహిత్ సెంచరీ ఫామ్‌లో ఉండటం భారత జట్టుకు శుభసూచకం.

## ఆస్ట్రేలియా మహిళా క్రికెటర్లతో అసభ్య ప్రవర్తన

ఆస్ట్రేలియా మహిళల క్రికెట్ టీం ప్లేయర్లతో భారత్‌లో అసభ్యంగా ప్రవర్తించిన ఘటన కలకలం రేపుతోంది. ఆస్ట్రేలియా జట్టు వన్డే వరల్డ్ కప్ ఆడేందుకు ప్రస్తుతం భారత్‌లో ఉంది. అయితే ఇండోర్ లో ఓ బైకర్ ఇద్దరు ఆస్ట్రేలియా మహిళా క్రికెటర్లను అభ్యకరంగా తాకుతూ వారితో అనుచితంగా ప్రవర్తించాడు. ఇండోర్ అడిషనల్ డిసిపి రాజేష్ దండోటియా ప్రకారం.. గురువారం (అక్టోబర్ 23న) ఉదయం 11 గంటలకు ఈ ఘటన జరిగింది. ఆస్ట్రేలియా జట్టుకు చెందిన ఇద్దరు మహిళా క్రీడాకారిణులు హెటల్ రాడిసన్ బ్లూ నుంచి సమీపంలోని కేఫ్‌కు నడుచుకుంటూ వెళ్తున్నారు. అదే సమయంలో బైక్ మీద వెళ్తున్న ఒక వ్యక్తి వారిని అనుసరించి తాకుతూ అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఆ వెంటనే బైక్‌తో నిందితుడు పరారయ్యాడు.



ఆస్ట్రేలియా మహిళల జట్టు భారతదేశంలో వన్డే ప్రపంచ కప్ ఆడటానికి వచ్చిందని తెలిసిందే. ఆస్ట్రేలియా ప్లేయర్లు వెంటనే జట్టు భద్రతా అధికారి డెన్నీ సిమన్స్ కు ఎస్ఓఎస్ నోటిఫికేషన్ పంపారు. ఆ తర్వాత సెక్యూరిటీ టీమ్, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఎంఐజి పోలీస్ స్టేషన్ పోలీసులు వెంటనే చర్యలు చేపట్టారు. సిసిటివి ఫుటేజ్ ద్వారా నిందితుడిని



గుర్తించి అరెస్టు చేశారు. నిందితుడ్ని ఆజాద్ నగర్‌కు చెందిన అఖిల్ ఖాన్ అని గుర్తించారు. ఈ ఘటనతో అంతర్జాతీయ క్రీడాకారులు సిటీలో ఉన్నప్పుడు ఇండోర్ పోలీసుల భద్రతా ఏర్పాట్లపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పోలీసులు కేసు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఈ కేసుపై ఇండోర్ అడిషనల్ డిసిపి రాజేష్ దండోటియా స్పందించారు. ఆస్ట్రేలియా మహిళా క్రికెటర్లను తాకుతూ, అసభ్యకరంగా ప్రవర్తించిన నిందితుడు అఖీల్ ఖాన్‌ను అరెస్టు చేశామన్నారు. హెటల్‌లో పోలీసులు ఉన్నారని, అయితే సెక్యూరిటీ విషయంలో ఎక్కడ లోపం జరిగిందో పరిశీలిస్తున్నామని తెలిపారు. హెల్కర్ స్టేడియంలో ఇంగ్లాండ్ తో జరిగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో విజయం సాధించిన మరుసటి రోజు ఆస్ట్రేలియా మహిళా జట్టులోని ఇద్దరు క్రికెటర్లు ఇండోర్‌లోని ఒక కేఫ్‌కు నడుచుకుంటూ వెళుతున్నారు. ఆ సమయంలో ఒక బైకర్ వారిని ఫాలో అయి అనుచితంగా తాకినట్లు క్రికెట్ ఆస్ట్రేలియా ధృవీకరించింది. ఈ విషయాన్ని జట్టు భద్రతా సిబ్బంది పోలీసులకు రిపోర్ట్ చేశారని తెలిపింది. మహిళల ప్రపంచ కప్ 2025 చివరి దశకు చేరుకుంటోంది. నాలుగు జట్లు సెమీఫైనల్స్ కు చేరగా జాబితాలో తొలి జట్టుగా ఆస్ట్రేలియా నిలిచింది. ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, భారతదేశం కూడా సెమీ-ఫైనల్ చేరాయి.

## బీసీసీఐ ఆదేశాన్ని ధిక్కరించిన సర్ఫరాజ్ ఖాన్

ముంబై బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ విషయంలో భారత క్రికెట్ వర్గాల్లో గందరగోళం నెలకొంది. సౌతాఫ్రికా 'ఏ' జట్టుతో జరగనున్న అనధికార టెస్ట్ సిరీస్‌కు సర్ఫరాజ్ ఖాన్‌ను సెలెక్టర్లు ఆశ్చర్యకరంగా పక్కన పెట్టారు. అంతేకాకుండా జాతీయ జట్టులో స్థానం దక్కాలంటే ముంబై జట్టులో అతను తన కామన్ ప్లేస్ (నం. 5) కంటే పై స్థానంలో బ్యాటింగ్ చేయాలని బీసీసీఐ సూచించినట్లు సమాచారం. అయితే, ముంబై కెప్టెన్ శార్దూల్ ఠాకూర్ ఈ సూచనను దాదాపుగా తోసిపుచ్చారు. తమ బ్యాటింగ్ ఆర్డర్ పటిష్టంగా ఉందని, మార్పు అవసరం లేదని స్పష్టం చేశారు. దీంతో సర్ఫరాజ్ ఖాన్ భవిష్యత్ సెలక్షన్ల కోసం ముంబై జట్టులో ఏ స్థానంలో బ్యాటింగ్ చేయాలనే దానిపై ప్రస్తుతం చర్చ జరుగుతోంది. వెస్టిండీస్ సిరీస్‌కు సెలక్ట్ కాకపోవడంపై నిరాశ చెందిన సర్ఫరాజ్ ఖాన్, సౌతాఫ్రికా 'ఏ'తో జరగనున్న రెండు మ్యాచ్‌ల అనధికార టెస్ట్ సిరీస్‌లో కచ్చితంగా ఆశించాడని సమాచారం. అయితే, అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ అతన్ని ఈ సిరీస్‌కు కూడా విస్మరించింది. దీంతో సర్ఫరాజ్ రంజీ ట్రోఫీలో ముంబై తరఫున ఆడాల్సి వచ్చింది. సర్ఫరాజ్ చివరిసారిగా 2024లో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారత్ తరఫున ఆడాడు. జాతీయ జట్టులోకి తిరిగి రావాలంటే, సర్ఫరాజ్ ఖాన్ తన నం.5 ప్లేస్ నుండి పై స్థానంలో బ్యాటింగ్ చేయాలని బీసీసీఐ సూచించినట్లు వార్తలు వచ్చాయి. దీనివల్ల అతను తన సామర్థ్యాన్ని మరింత ప్రదర్శించడానికి అవకాశం ఉంటుందని సెలెక్టర్లు భావించారు. అయితే, ముంబై జట్టు కెప్టెన్ శార్దూల్ ఠాకూర్ ఈ అంశంపై భిన్నంగా స్పందించారు. జమ్మూ కాశ్మీర్‌తో జరిగిన సీజన్ తొలి మ్యాచ్‌లో సర్ఫరాజ్, సీనియర్ ఆటగాళ్లు అజింక్యా రహానే, సిద్ధేష్ లాడ్ తర్వాత బ్యాటింగ్ చేశాడు. శార్దూల్ ఠాకూర్ స్పష్టం చేస్తూ.. "మా బ్యాటింగ్ ఆర్డర్ పటిష్టంగా ఉంది, మేము ఎలాంటి మార్పులు చేయాల్సిన అవసరం లేదు" అని అన్నారు. సర్ఫరాజ్ ఖాన్ తిరిగి భారత జట్టులోకి రావడానికి ఇండియా 'ఏ' మ్యాచ్‌లు ఆడాల్సిన అవసరం లేదని శార్దూల్ ఠాకూర్ పేర్కొన్నారు. గాయం నుంచి కోలుకొని తిరిగి ఆడుతున్న సర్ఫరాజ్, స్థిరంగా పరుగులు సాధిస్తే, అతను నేరుగా జాతీయ టెస్ట్ జట్టులోకి తిరిగి రాగలడు అని ఠాకూర్ బలంగా చెప్పారు. "ఇండియా 'ఏ' జట్టు అంతర్జాతీయ క్రికెట్‌కు సిద్ధం చేయాలనుకునే ఆటగాళ్లను చూస్తుంది. అంతర్జాతీయ క్రికెట్ ఆడేందుకు సర్ఫరాజ్‌కు ఇండియా 'ఏ' మ్యాచ్‌లు అవసరం లేదని నేను భావిస్తున్నాను. అతను పరుగులు చేస్తే నేరుగా టెస్ట్ సిరీస్‌లో కూడా ఆడగలడు" అని ముంబై కెప్టెన్ తెలిపారు. సర్ఫరాజ్ ఖాన్ ఏ స్థానంలో బ్యాటింగ్ చేసినా రాణించగల కెపాసిటీ ఉన్న సీనియర్ ఆటగాడని శార్దూల్ ఠాకూర్ కొనియాడారు. "అతను ఒత్తిడితో కూడిన పరిస్థితుల్లో ఎప్పుడూ మంచి ప్రదర్శన ఇచ్చే సీనియర్ ప్రొఫెషనల్. అతను ఏ స్థానంలో బ్యాటింగ్ చేసినా, స్థిరంగా భారీ స్కోర్లు చేస్తూనే ఉంటాడు. అతను నిరాశపరచని స్పెషల్ టాలెంటెడ్ పర్సన్" అని ఠాకూర్ అన్నారు. ప్రస్తుతానికి భారత జట్టు యాజమాన్యం, సెలెక్టర్లు సర్ఫరాజ్ భవిష్యత్తుపై ఇంకా స్పష్టమైన నిర్ణయానికి రాలేదు. దీంతో ముంబై సెలెక్టర్లు, జాతీయ సెలెక్టర్ల మధ్య సమన్వయం లోపించినట్లు కనిపిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో సర్ఫరాజ్ దృష్టి కేవలం భారీ స్కోర్లు చేయడంపైనే ఉంది.

## కొనుగోలు ప్రారంభించిన రోజే రైతులు ధర్నా.

అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి – అక్టోబర్ – 27.





మక్తల్: మక్తల్ మండలం లింగంపల్లి గ్రామ శివారులో సోమవారం వినాయక కాటన్ మిల్లులో మధ్యాహ్నం ఏఎంసి పాలక వర్గము . మార్కెట్ కమిషనర్ మిల్లు యజమాని పత్తి కోనుగోలును ప్రారంభించారు.తేమశాతం విషయంలో సాయం త్రం రైతులు యజమాన్యం మద్య వాదనలు పేరిగి మక్తల్ నారాయణపేట రొడ్డు పై ధర్నా చేశారు. సిసిఐ నిర్ణయించిన ఎనిమిది నుంచి పన్నేండు తేమా శాతం ఉండాలని నిబంధనలు పేట్టింది. అందుకు ఎనిమిది వేల ఒక్క వంద పది రూపా యల ధరకు కోంటామన్నారూ. దాదాపు 14 శాతం తేమ ఉన్నా నాల్గు వాహనాలను మిల్లు యజమాని పత్తిని కొనుగోలు చేయడానికి నిరాకరించడంతో రైతులకు.మిల్ యజమాని మధ్యన వాగ్ వివాదం చోటు చేసుకుంది. చివరకు రైతులు రోడ్డు పైకి చేరి ధర్నా చేశారు.ఈ విషయం తెలుసుకున్న మక్తల్ పోలీసులు రంగ ప్రవేశం చేసి ధర్నాన్ని విరమింప చేశారు. కాగ దాన్ని పూర్వపరాలిలా ఉన్నాయి. గత నాలుగు సంవత్సరాలుగా నియోజకవర్ వర్గంలో రైతులు పత్తి సాగు చేసేందుకు ఆసక్తి కనపరిచారు. పంట చేతికొచ్చి సమయంలో అకాల వర్షాలను పాలక వర్గం దృష్టిలో ఉంచుకొని ఎనిమిది నుండి 12 శాతం కాకుండా 14 శాతం వరకు తేమతో ఉన్నా పత్తిని కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సిసిఐ కి. యజమాన్యానికి ప్రభుత్వము సూచన చేయడం జరిగింది. అయితే మండలంలోని వినాయక పత్తి మిల్లు లో సోమవారం పత్తి కొనుగోలు చేయడానికి గుజరాత్ కు చెందిన వ్యాపారవేత్త రావడం జరిగింది. అయితే ప్రస్తుతం తెలంగాణ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పత్తి మొక్కల పైనే ఉన్న పత్తిని సేకరించిన ఆరబెట్టాలన్న పొడి వాతా వర్ణం లేక పోవడంతో పత్తిని నిల్వ ఉంచుతున్నారు నిబంధనం సడలించి 14% వరకు తేమతో కొనుగోలు కేంద్రాలకు రైతులు పత్తి తీసుకువచ్చిన తేమ పేరుతో రైతులను వేధించకండి అని రాష్ట్ర ప్రభుత్వం సూచన చేయడం జరిగింది. ఈ ప్రాంతంలో పత్తి కొనుగోలు చేయడానికి గుజరాత్ కి చెందిన పత్తి వ్యాపారవేత్త రావడం జరిగిన పత్తి లో తేమశాతం శాతం 8 నుండి 12 ఉంటేనే ఖరీదు చేస్తామనడం జరిగింది . తేమశాతం ఎక్కువగా ఉన్న దాదాపు నాలుగు పత్తి వాహనాలను తిప్పి పంపడంతో ఈ గొడవకు కారణం అయ్యింది, పత్తిని ఆరపెట్టి తీసుకొస్తేనే తీసుకుంటా మిల్లు యజమాన్యం ఖరాఖండిగా చెప్పారు.చేసేది లేక పోలీసులు రైతులని సర్ది తేమశాతం ఎక్కువగా ఉన్న వాహనాలను తిప్పి పంపడం జరిగింది.

## భీమలింగంలో కార్తిక మాస ఉత్సవాలు





వలిగొండ అక్టోబర్ 27

మండల పరిధిలోని సంగెం మూసీ నది మధ్యలో వెలిసిన భీమలింగం అత్యంత మహిమాన్విత మైనదిగా ప్రసిద్ధి చెందింది.పరమశివుడికి అత్యంత ప్రీతి పాత్రమైన భీమలింగం,కార్తీక మాసంలో నేటి నుండి వలిగొండ మండలంలోని సంగెం గ్రామంలోని త్రివేణి సంగమమైన శ్రీశ్రీశ్రీ గంగ గౌరీ సమేతమైన భీమ లింగేశ్వరుడి ఉత్సవాలు నిర్వహించనున్నారు.సోమవారం ప్రారంభమైన కార్తీక మాస ఉత్సవాలను గ్రామస్తులు భీమలింగం శివయ్య దగ్గర మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించి,ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ శ్రీ భీమలింగేశ్వర స్వామి క్షేత్రం అపారమైన శక్తిని,మహిమను కలిగిన ప్రదేశమని, రోజు రోజుకు భక్తుల తాకిడి పెరుగుతుందని,భక్తుల సౌకర్యం కొరకు అందుకోసం శివలింగం చుట్టూ సీసీ రోడ్డును వేయించి భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా నిర్మాణం పనులను త్వరలోనే చేపడుతామని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం బీమలింగం ప్రాంతాన్ని అభివృద్ధి పరిచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలన్నారు.అదే విధంగా ఈనెల 27వ తారీకు నుండి నవంబర్ 20వ తారీకు వరకు జరిగే కార్తీకమాస ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కిసరి రామ్ రెడ్డి,వైస్ ఎంపీపీ బాదరాజు ఉమా బాల నరసింహ,నోముల జంగారెడ్డి, కాసుల కృష్ణ,సురకంటి మురళీధర్ రెడ్డి,వాసుదేవా రెడ్డి,మల్లారెడ్డి ,బద్దం రాఘవేందర్ రెడ్డి,కిరణ్ రెడ్డి,గిరిధర్ చారి,వరికుప్పల మల్లయ్య,నరసింహ,రావు వెంకట్ రావు, సాయికుమార్,భక్తులు, పాల్గొన్నారు.

## సైకిల్ ర్యాలీ నిర్వహించిన రామన్నపేట పోలీసులు

నకిరేకల్ నియోజకవర్గం : అక్షర కలం, ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణంలో పోలీస్ అమరవీరుల స్మారక ఉత్సవాలలో భాగంగా సోమవారం రోజున సైకిల్ ర్యాలీనీ రామన్నపేట పోలీసులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. పోలీసు అమరవీరుల స్మారక ఉత్సవాల సందర్భంగా రామన్నపేట మండలం లో సైకిల్ ర్యాలీను పోలీసు స్టేషన్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు రామన్నపేట పోలీస్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రజలకు అమరవీరుల సేవల గుర్తు చేసుకుంటూ, వారు చేసిన త్యాగలను స్మరించుకుంటూ, పోలీసు సంస్కరణల గురించి, ప్రజలకు మరియు పోలీసు వారికీ ఉన్న సంబంధాలను ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమం లో ఎస్సై డి.నాగరాజు సిబ్బంది,ఎఎస్ఐ ఎం.సురేందర్, రాంబాబు, కమలాకర్, డి.స్వామి, లింగస్వామి, కవిత, రామన్నపేట మండల నాయకులు అక్రమ్, పృథ్వీ, జూనియర్ కళాశాల సిబ్బంది లు పాల్గొన్నారు.



# పోలీస్ అమరవీరుల త్యాగం వెలకట్టలేనివి...

## - అదనపు ఎస్పీ మహేందర్....

మెదక్, అక్టోబర్ 27 (అక్షర కలం):-





పోలీస్ అమరవీరుల త్యాగం వెలకట్టలేనివని, వారి సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ పేర్కొన్నారు. మెదక్ ఎస్పీ శ్రీనివాసరావు, ఆదేశాల మేరకు మెదక్ జిల్లా అదనపు ఎస్పీ శ్రీ.ఎస్. మహేందర్ , పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా ఫ్లాగ్ డే వారోత్సవాల భాగంగా, అల్లాదుర్గ్ సర్కిల్ పరిధిలోని రేగోడు పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో పోచారం గ్రామానికి చెందిన అమరవీరుడు హెడ్ కానిస్టేబుల్ రాములు గారి ఫోటోకు నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడి వారి ఆరోగ్యం, జీవన పరిస్థితులను తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, పోలీసులు ఎల్లప్పుడూ అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం, సిందోల్ గ్రామంలో సీసీ కెమెరాలను అదనపు ఎస్పీ మహేందర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్నకుమార్, సీఐ రేణుక, ఎస్సై శ్రీ పోచయ్య పాల్గొన్నారు. అలాగే, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను గుర్తించి యజమానికి తిరిగి అందజేసిన అదనపు ఎస్పీ మహేందర్ ప్రజా సేవా దృక్పథానికి నిదర్శనంగా నిలిచారు. సీఐ శ్రీమతి రేణుక మాట్లాడుతూ, పోలీసులు ప్రజల రక్షణ కోసం ఎల్లప్పుడూ ముందుంటారు. అమరవీరుల దినం సందర్భంగా వారి త్యాగాలను స్మరించుకోవడం మా విధి అని తెలిపారు. డీఎస్పీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, వీధి భద్రతా నిర్వహణలో, ప్రజా రక్షణలో ప్రాణాలు అర్పించిన అమరవీరులు మా గర్వకారణం అని పేర్కొన్నారు. అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ, ప్రజా రక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలను సైతం పణంగా పెట్టి సేవలందిస్తున్న పోలీసుల కృషి అభినందనీయమైనది. దేశవ్యాప్తంగా ప్రజా క్షేమం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం ఫ్లాగ్ డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. వారి త్యాగాల నుండి స్ఫూర్తి పొంది ప్రజలకు మరింత సమీపంగా ఉండి, సత్వర సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు పోచయ్య, శ్రీ ప్రవీణ్ రెడ్డి, శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా, మండల ప్రజా ప్రతినిధులు మన్నే భాస్కర్, గున్న సంగమేశ్వర్, చోటు మియా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది

### నిరుపేదలకు నిస్వార్థంగా సేవలందించాలి.

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.

అక్షర కలం/ నారాయణపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ -27.




వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, ఆ వృత్తిలో పేద ప్రజలకు బాధ్యతగా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. నారాయణపేట జిల్లా/ మండలంలోని అప్పక్ పల్లి వద్ద గల ప్రభుత్వం మెడికల్ కళాశాల / హాస్పిటల్ లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌లో %వీడీమా 2025-%2026 బ్యాచ్ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన "ఓరియెంటేషన్ డే అండ్ వైట్ కోట్ సెర్మనీ" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీరు పవిత్రమైన వృత్తిలో కొనసాగుతున్నారు దానిని పవిత్రంగా భావిస్తూ ఉద్యోగ ఉద్యోగ బాధ్యత నిర్వహించాలని తెలిపారు. ఎంబిబిఎస్ పూర్తయిన తర్వాత గ్రామాలలో వైద్య సేవలు అందించి బీద ప్రజలకు అండగా ఉండి, వారికి భరోసా కల్పించాలని ఆమె సూచించారు. నేడు మీరంతా వైద్య వృత్తి చేపట్టడానికి, ఇంత ఉన్నత స్థాయిలో రావడానికి ముఖ్యమైన వ్యక్తులు తల్లిదండ్రులు అని, వారి గౌరవం ఏ మాత్రం తగ్గకుండా ఆ గౌరవం ఉన్నత స్థాయిలో ఉండే విధంగా చూసుకుంటూ ఎంబిబిఎస్ పూర్తి చేయాలని చెప్పారు. మీరు ధరించే వైట్ కోట్ శాంతికి, స్వచ్ఛతకు చిహ్నాలు అని అంతే స్వచ్ఛమైన మనసులతో ఉంటూ వైద్య సహాయం కోసం వచ్చిన రోగులకు పూర్తిస్థాయిలో చేయూతను అందించాలని కలెక్టర్ కోరారు.కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...తెల్లని కోటు కేవలం ఒక దుస్తువు కాదని, అది సేవ, బాధ్యత, కర్తవ్య నిబద్ధతకు ప్రతీక అని పేర్కొన్నారు. వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదిగా, సమాజానికి మార్గదర్శకమైనదిగా ఉండాలని విద్యార్థులు గుర్తుంచుకోవాలని సూచించారు. విజ్ఞానం తో పాటు మానవత్వం కలగలిపిన వైద్యులుగా ఎదగాలని, క్రమశిక్షణ, నిజాయితీ, దయ అనే విలువలను ఎల్లప్పుడూ కాపాడుకోవాలని ప్రజలకు మంచి సేవలు అందించాలని ఎస్పీ తెలిపారు.విద్యార్థులు ఎలాంటి చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉండాలని సూచించారు ముఖ్యంగా డ్రగ్స్ ర్యాగింగ్ వంటి అలవాట్లకు అలవాటు పడితే మీరు వాటికి పూర్తిగా బానిసలు అవుతారని, మీ జీవితం ఆగమ్య గోచరంగా మారుతుందని చెప్పారు. డ్రగ్స్ గాని లేదా ర్యాగింగ్ వంటి కార్యక్రమాలు చేసిన విద్యార్థులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఈ విషయాలను గమనించి చెడు సావాసమునకు చెడు స్నేహానికి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. మెడికల్ కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా విద్య పైనే ఏకాగ్రత పెట్టి ఉన్నత స్థాయిలో ఉత్తీర్ణులు అయ్యేందుకు ప్రయత్నం చేయాలన్నారు. ఎవరైనా చెడు అలవాటులకు బానిసలు అయినట్టు తెలిసినా, ఏ విద్యార్థినైనా ఇతర విద్యార్థులు ర్యాగింగ్ పాల్పడినా సంబంధిత డిపార్ట్మెంట్ విభాగ అధిపతులకు తెలియపరిస్తే వారిపైన శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు కూడా మీ పిల్లలు ఎలా చదువుతున్నారు? లేదా? ఇతరత్ర కార్యక్రమంలో పైన ఏమైనా శ్రద్ధ పెడుతున్నారా ? వయసు ప్రభావం వంటి విషయాల పైన ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తూ వారికి తగు సూచనలు సలహాలు అందించడం ద్వారా వారు ఉన్నత స్థాయిలో చేరుకోవడానికి మీరు కూడా దోహద పడిన వారవుతారని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. మెడికల్ కళాశాల/జిల్లా ఆస్పత్రి అభివృద్ధికి సహకరించిన, సహకరిస్తున్న జిల్లా కలెక్టర్ కు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్ర మోహన్ , వైస్ ప్రిన్సిపాల్ డా. కిరణ్ ప్రకాష్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా.ఆదిత్య, ఆర్ ఎంవో డా.రాఘవేందర్ , అన్ని శాఖల హెచ్ ఓ డి లు, వైద్య విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 85% దాన్యం కొనుగోలు కేంద్రాలు

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ అక్షర కలం



సోమవారం రాష్ట్ర పౌరసరఫరాలు ,నీటిపారుదల శాఖ మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రులు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ ,మార్కెటింగ్ ,సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లాకు సంబంధించి ధాన్యం సేకరణ వివరాలను జిల్లా కలెక్టర్ తెలియజేస్తూ ఇప్పటివరకు జిల్లాలో 41 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు తెలిపారు. మరి కొంత ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉందని, నాణ్యతను, తేమను పూర్తిస్థాయిలో పరిశీలించిన మీదట కొనుగోలు చేస్తున్నామని, ఇప్పటివరకు ధాన్యం అమ్మిన రైతులకు 16 కోట్ల రూపాయలు చెల్లింపులు చేయడం జరిగిందని వెల్లడించారు. మొంత తుఫాన్ ను దృష్టిలో ఉంచుకొని రానున్న రెండు,మూడు రోజులు వరి కోతలు చేయవద్దని రైతులకు విజ్ఞప్తి చేయడం జరిగిందని ,గత వారమే డివిజన్ల వారిగా హార్వెస్టర్లతో సమావేశం నిర్వహించామని ,పూర్తిగా ఆరబెట్టిన తర్వాత సరైన తేమ శాతంతో కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురావాలని రైతులకు చెప్తున్నామని తెలిపారు. గోదాముల కొరతను దృష్టిలో ఉంచుకొని ధాన్యాన్ని నిల్వ ఉంచేందుకు నల్గొండ ఎస్ఎల్ బి సి లో ఉన్న బత్తాయి మార్కెట్ ను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని, అందుకు ప్రభుత్వం అంగీకరించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. పత్తి కొనుగోళ్ల పై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 23 ప్రతి జిన్నింగ్ మిల్స్ ఉన్నాయని ,అందులో 9 ఎల్ 1 కేంద్రాలుగా ఉన్నాయని ,మునుగోడు, దేవరకొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలోని కొన్ని ప్రాంతాల నుండి పత్తి వస్తుందని ,సీసీఐ నిబంధనల ప్రకారం కపాస్ యాప్ లో రైతుల ద్వారా స్లాట్ బుక్ చేయిస్తున్నామని, రైతులు 8 నుండి 12% తేమతోనే పత్తిని తీసుకువస్తున్నారని, పత్తి అమ్మకాలు సజావుగా కొనసాగేలా ఇటీవలే సీసీఐ రీజినల్ మేనేజర్ తో సమావేశం నిర్వహించామని తెలిపారు. అలాగే రానున్న రెండు, మూడు రోజులు మొంతతుఫాను ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర విపత్తు నిర్వహణ బృందం, జాతీయ విపత్తు నిర్వహణ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు. ప్రతి సీజన్లో ధాన్యం వర్షాలకు తడవడం ,నిలువ సామర్థ్యాలు లేకపోవడం వంటి కారణాలవల్ల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వీలైనంతగా నిలువ సామర్థ్యాలను పెంచడంతోపాటు, ధాన్యం ఆరబెట్టే యంత్రాలుఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆమె సూచించారు.అంతకు ముందు రాష్ట్ర పౌరసరఫరాలు ,నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ మొంత తుఫాన్ వల్ల ధాన్యం, మొక్కజొన్న, పత్తి రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని, ఈ మేరకు జిల్లా యంత్రాంగాలు పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. తుఫాన్ వల్ల రైతులకు ఎలాంటి నష్టం జరగకూడదని, అన్ని జిల్లాలలో నిర్దేశించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలన్ని ప్రారంభం కావాలని, ఈ రెండు, మూడు రోజులు వర్షాలను దృష్టిలో ఉంచుకొని రైతులు వరి కోతలు లేకుండా ఉండేలా అవగాహన కల్పించాలని, అన్ని కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లు డ్రయ్యర్లు, దాన్యం శుభ్రపరిచే యంత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని ,ఎక్కడైనా మౌలిక సదుపాయాలకు ఇబ్బంది ఉంటే తమ దృష్టికి తేవాలని, ధాన్యం సేకరణ సజావుగా నిర్వహించేలా రైతులు ఇబ్బందులు పడకుండా రాబోయే 45 రోజులు అప్రమత్తంగా ఉండేలా చూడాలని కోరారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ మొంతతుఫాను కొమరం భీమ్ ,ములుగు, భూపాలపల్లి ,కొత్తగూడెం, సూర్యాపేట జిల్లాలలో తీవ్ర ప్రభావం చూపించనుందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని తుఫాను తగ్గేవరకు రైతులు వరి కోతలకు వెళ్లవద్దని చెప్పాలని అన్నారు .కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలని, రైతులు నష్టపోకుండా చూడాలని ,అలాగే మొక్కజొన్న, పత్తి కొనుగోళ్లు కూడా ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని చెప్పారు. ధాన్యంతో పాటు, పత్తి, మొక్కజొన్న తేమ శాతాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని, ఇతర రాష్ట్రానికి చెందిన పక్క జిల్లాల నుండి ధాన్యాన్ని అమ్మడానికి వీలు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇందుకుగాను క్రాప్ కటింగ్ ఆధారంగా ఆధార్ లింకుతో పక్కగా అమలు చేయాలని సూచించారు.

## విద్యుత్ ఘాతంతో గేదెలు మృతి.

నకిరేకల్ నియోజకవర్గం: అక్షర కలం, ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామానికి చెందిన కన్నేబోయిన నరసింహ తండ్రి శంకరయ్య అనే రైతు మధ్యాహ్నం పశువులను మెపుతున్న సందర్భంలో తెగిపడిన విద్యుత్ తీగలకు 2 గేదెలు తాకడంతో అక్కడికక్కడే రెండు మృతి చెందాయి., పాడి గేదెలు కళ్ళముందే విద్యుత్ ఘాతం తో చనిపోవడంతో రైతు కన్నీరు పెట్టుకున్నాడు రెండు గేదెలు ఖరీదు దాదాపు లక్ష ఇరవై వేల రూపాయల వరకు విలువ ఉంటుందని రైతు తెలియజేశాడు. విద్యుత్ అధికారులు తక్షణమే స్పందించి గేదెలకు నష్టపరిహారం చెల్లించాలంటూ పలువురు అధికారులను విజ్ఞప్తి చేశారు

## నూతన పార్కింగ్ షెడ్ నిర్మాణానికి భూమి పూజ

అక్షర కలం, మందమర్రి అక్టోబర్ 27:



సింగరేణి ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ కార్మికుల సౌకర్యార్థం నూతన పార్కింగ్ షెడ్ నిర్మాణానికి సోమవారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్క్ షాప్ డివైజిఎం దూప్ సింగ్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్ లు ముఖ్యఅతిథులుగా హాజరై, పూజా కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. అనంతరం భీమనాథుని సుదర్శన్ మాట్లాడుతూ, వర్క్ షాప్ ఆవరణలో ఇదివరకు ఉన్న వాహనాల పార్కింగ్ షెడ్ సరిపోవడం లేదని, నూతనంగా మరో పార్కింగ్ షెడ్ నిర్మాణం చేపట్టాలని గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో యాజమాన్యానికి ప్రతిపాదించగా, ఏఐటియుసి ప్రతిపాదన మేరకు ఏరియా అధికారులు నూతన పార్కింగ్ షెడ్ నిర్మాణానికి పనులు చేపట్టడం జరిగిందన్నారు. గుర్తింపు సంఘం ఏఐటియుసి కార్మికుల హక్కుల సాధన తో పాటు కార్మికుల సంక్షేమానికి నిర్విరామంగా కృషి చేస్తుందని తెలిపారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక







# 11ఏళ్ల తర్వాత టాలీవుడ్‌కి రీఎంట్రీ ఇస్తున్న బాలీవుడ్ బ్యూటీ ..

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య టాలీవుడ్‌లో స్ట్రెయిట్ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ ద్విభాషా చిత్రం (తెలుగు%–%తమిళం) ప్రస్తుతం "%ూబతీఅఋ% 46" అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతోంది. చిత్రంకి సంబంధించిన ఒక్కో అప్‌డేట్‌తో అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. తాజాగా ఈ మూవీ టీమ్ మరో ఆసక్తికరమైన సమాచారం బయట పెట్టింది. బాలీవుడ్ సీనియర్ నటి రవీనా టాండన్ ఈ చిత్రంలో ఓ కీలక పాత్రలో నటిస్తున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఆమె పుట్టినరోజు (అక్టోబర్ 26) సందర్భంగా సినిమా యూనిట్ రవీనాకు బర్త్‌డే విషెస్ చెబుతూ ఒక స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేసింది. "మీరు మా ప్రయాణంలో భాగం అవ్వడం ఆనందంగా ఉంది%ా% రాబోయే అద్భుతమైన జర్నీ కోసం ఎదురుచూస్తున్నాం" అంటూ మేకర్స్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.'సూర్య 46'లో 'ప్రేమలు' ఫేమ్ మమితా బైజు కథానాయికగా నటిస్తుండగా, సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్ ఒక ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారు. ఇప్పుడు రవీనా టాండన్ కూడా జాయిన్ కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై మరింత హైప్ పెరిగింది. ఆమె పాత్రపై ఇప్పుడు అందరిలో ఆసక్తికర చర్చలు నడుస్తున్నాయి.








# ముఖానికి ట్రీట్‌మెంట్ చేయించుకున్న రష్మిక మందన్నా..

ఇండస్ట్రీ అంటే గ్లామర్ ప్రపంచం. ఇక్కడ అందం, ఆకర్షణే కెరీర్‌ను నిర్ణయిస్తాయి. ముఖ్యంగా హీరోయిన్‌లకు అయితే ఇది మరింత ప్రాధాన్యం కలిగిన అంశం. అందుకే చాలా మంది నటీమణులు ఫిట్‌గా కనిపించేందుకు కఠినమైన డైట్‌లు, వ్యాయామం, యోగా, బ్యూటీ ట్రీట్‌మెంట్‌లు చేసుకుంటూ ఉంటారు. తాజాగా ఈ జాబితాలో నేషనల్ క్రష్ రష్మిక మందన్నా కూడా చేరింది. తాజాగా రష్మిక ఒక ఎయిర్‌పోర్ట్‌లో కనిపించింది. అయితే ఈసారి ఆమె ఫోటోలు కాస్త వైరల్ అయ్యాయి , కారణం ఆమె ముఖం మీద మాస్క్. సాధారణంగా సెలబ్రిటీలు ఎయిర్‌పోర్ట్‌లో ఫోటోగ్రాఫర్ల కోసం కొద్దిసేపు మాస్క్ తీసి పోజులు ఇస్తారు. కానీ రష్మిక మాత్రం ఈసారి అలా చేయలేదు.



# వెండితెరపై తొలి సూపర్ షీ

జ్యోతి పూర్వాజ్ ప్రధాన పాత్ర పోషిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'కిల్లర్'. పూర్వాజ్ స్వీయ దర్శకత్వంలో నటిస్తూ, ప్రజయ్ కామత్, ఎ.పద్మనాభరెడ్డిలతో కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకునే దశలో ఉంది. త్వరలో విడుదల కానున్న ఈ సినిమా గురించి దర్శకుడు పూర్వాజ్ మాట్లాడుతూ 'ఇది ఇండియాలోనే తొలి సూపర్ షీ మూవీ. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్, సూపర్ హీరో ఎలిమెంట్స్‌తో ఆద్యంతం ఉత్కఠభరితంగా సినిమా ఉంటుంది. ప్రచార చిత్రాలు ఇప్పటికే సినిమాపై అంచనాలు పెంచాయి. త్వరలోనే రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తాం.' అని చెప్పారు. విశాల్‌రాజ్, దశరథ, చందూ, గౌతమ్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: జగదీశ్ బొమ్మిశెట్టి, సంగీతం: ఆశీర్వాద్, సుమన్ జీవ, సమర్పణ: ఉర్వీష్ పూర్వాజ్, నిర్మాణం: థింక్ సినిమా, మెర్జ్ ఎక్స్‌ఆర్, ఏయు అండ్ ఐ.



# ఆర్యన్ ప్రేమగీతం

విష్ణు విశాల్ నటించిన ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'ఆర్యన్'. ప్రవీణ్ కె. దర్శకుడు. శుభ్రా, ఆర్యన్ రమేష్ నిర్మాతలు. ఈ నెల 31న సినిమా విడుదల కానుంది. ప్రచారంలో భాగంగా ఈ సినిమాలోని పాటను ఆదివారం మేకర్స్ విడుదల చేశారు. 'పరిచయమే..' అంటూ సాగే ఈ ప్రేమగీతాన్ని సామ్రాట్ రాయగా, జిబ్రాన్ స్వరపరిచి, అభి.వి, భృత్త లతో కలిసి ఆలపించారు. హీరోహీరోయిన్ల ప్రేమప్రయాణాన్ని ఆవిష్కరించేలా ఈ పాట సాగింది. విష్ణు విశాల్ పోలీస్ ఆఫీసర్‌గా నటించిన చిత్రంలో సెల్వరాఘవన్, శ్రద్ధా శ్రీనాథ్, మానస చౌదరి కీలక పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: హరీశ్ కన్నన్, నిర్మాణం: విష్ణు విశాల్ స్టూడియోస్.

# తొమ్మిది నెలల బాలుడు ఆత్మ అయితే?

ఆనంద్ రవి, దివి లీడ్ రోల్స్ చేసిన డిఫరెంట్ హారర్ మూవీ 'నెపోలియన్ రిటర్న్స్. ఆనంద్ రవి దర్శకుడు. భోగేంద్రగుప్త నిర్మాత. ప్రస్తుతం ఈ సినిమా నిర్మాణ దశలో ఉంది. ఆదివారం హైదరాబాద్‌లో ఈ సినిమా టైటిల్, గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌ని నిర్వహించారు. దర్శకులు వశిష్ట, సాయిరాజేశ్, నిర్మాత వంశీ నందిపాటి, అనిల్ విశ్వంత్ అతిథులుగా హాజరై చిత్ర బృందానికి శుభాకాంక్షలు అందించారు. హీరో, డైరెక్టర్ ఆనంద్ రవి మాట్లాడతూ 'ఇది ఇప్పటివరకూ రాని పాయింట్. ఇందులో తొమ్మిది నెలల బాలుడు ఆత్మగా మారతాడు. ఆద్యంతం ఉత్కంఠభరితంగా ఈ సినిమా సాగుతుంది. తప్పకుండా అందరికీ మంచి గుర్తింపు తెచ్చే సినిమా అవుతుంది.' అని ఆశాభావం వ్యక్తం చేశారు. మంచి స్క్రిప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నామని నిర్మాత భోగేంద్రగుప్తా చెప్పారు.



# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

### రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్





**నల్లగొండ అక్షరకలం**

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి విద్యార్థులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ సందర్భంగా ఆయన జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై జిల్లా అధికారులు ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలని, ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని చెప్పారు. దీనివలన ఫిర్యాదుదారులకు మేలు కలుగుతుందని, ఎంతో దూరం నుండి సమస్యల పరిష్కారానికై ఫిర్యాదుదారులు నల్గొండ జిల్లా కేంద్రానికి వస్తారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కాగా ఈ సోమవారం మొత్తం (98 )ఫిర్యాదులు రాగా, జిల్లా అధికారులకు (53) రెవెన్యూ శాఖకు (45 )ఫిర్యాదులు వచ్చాయి. గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ ,దేవరకొండ ,చండూరు ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం: నగరంలోని సువర్ణ యంత్ర సహిత శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల ఆశీర్వచనాలు పొందారు. కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేంద్ర, నూతన శివాలయ నిర్మాణ కమిటీ బాధ్యులతో కలిసి.. ప్రాంగణంలో కలియ తిరిగి నిర్మాణ వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 27:**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణంలోని హమాలివాడ, సూర్యనగర్ కాలనీ వాసులు గత కొద్ది రోజులుగా తమ కాలనీకి నల్లా నీరు రావడం లేదని, నీటిని అందించాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన భూపతి జగన్ మోహన్ తన తండ్రి పేరిట గల భూమిని ఆయన




మరణించినందున తన పేరిట పట్టా మార్పు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల మండలం వేంపల్లి గ్రామానికి చెందిన రాయిలి సత్యం తాను తన భూమి హద్దుగా కొలత కొరకు దరఖాస్తు చేసుకున్నానని, సర్వే చేయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసిపేట మండలం ధర్మారావుపేట గ్రామానికి చెందిన నేతుల సత్తయ్య తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండల కేంద్రానికి చెందిన జె బాలక్క, ఎస్సి కాలానికి చెందిన ఎన్ లక్ష్మి, భూపెల్లి లావణ్య లు తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు. బెల్లంపల్లి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ప్రతినిధులు తమ దరఖాస్తులో సేంద్రీయ ఉత్పత్తుల అవుట్ లెట్ కొరకు స్థలం కేటాయించాలని కోరారు. నెన్నెల మండలం నందులపల్లి గ్రామానికి చెందిన ఇందూరి కిష్టయ్య తన కుమారుడు తన భూములు లాక్కొని ఇంటి నుంచి బయటకు వెళ్లగొట్టాడని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రారండోయ్ వేడుక చే(చూ)ద్దాం..!

- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పుట్టినరోజు
- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సేవా కార్యక్రమాలకు పిలుపు
- సర్వం సిద్ధం చేసిన శీనన్న అభిమానులు
- రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, బైక్ ర్యాలీలతో హోరెత్తించేందుకు సిద్ధం
- వేడుకల వివరాలను వెల్లడించిన తుంబూరు




### దయాకర్ రెడ్డి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం : ఉమ్మడి ఖమ్మంజిల్లా ముద్దుబిడ్డ... లెజండరీ లీడర్ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పుట్టిన రోజు వేడుకలను నేడు మంగళవారం నిర్వహించేందుకు ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ఊరువాడా సిద్ధం అయ్యింది. కాంగ్రెస్ నేతలు, పొంగులేటి అభిమానులు సేవా కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, బైక్ ర్యాలీలతో ఉమ్మడిజిల్లాను హెరెత్తించేందుకు సిద్ధం అయ్యారు. భారీ కటౌట్లు, ఫ్లెక్సీలు, హోర్డింగ్ లను పురవీధుల్లో ఇప్పటికే ఏర్పాటు చేశారు. కాగా ఈ వేడుకలకు సంబంధించిన వివరాలను క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి వెల్లడించారుఉదయం 09 గంటలకు ఖమ్మం క్యాంపు కార్యాలయంలో భారీ కేక్ కటింగ్, రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా నేలకొండపల్లిలో వ్యవసాయ మార్కెట్ యార్డు నుంచి బైక్ ర్యాలీ ఉంటుందని పేర్కొన్నారు. ఉదయం 09.30గంటలకు వరంగల్ క్రాస్ రోడ్డులో, ఉదయం 10గంటలకు కల్లూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో కేక్ కటింగ్ ఉంటుందన్నారు. ఉదయం 11 గంటలకు ముదిగొండ మెయిన్ సెంటర్ లో అన్నదాన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ఉదయం 11.30గంటలకు కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్, మధ్యాహ్నం 12గంటలకు ఖానాపురంలోని శ్రీ అభయ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో అయ్యప్పస్వాములకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఇవేకాక ఇంకా అనేక ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. కావున ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని పొంగులేటి శీనన్న అభిమానులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలందరూ ఆయా ప్రాంతాల్లో జరిగే వేడుకలు, సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యులవ్వాలని దయాకర్ రెడ్డి కోరారు.

# దేశ ప్రగతికి అవరోధమైన అవినీతిని నిర్మూలించాలి

### ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ



**అక్షర కలం, మందమర్రి అక్టోబర్ 27:**

దేశ ప్రగతికి అవరోధమైన అవినీతిని నిర్మూలించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ తెలిపారు. సోమవారం ఏరియా జీఎం కార్యాలయంలో నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జీఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, కేంద్ర విజిలెన్స్ కమిషన్ ఆదేశాల మేరకు దేశంలోని అన్ని ప్రభుత్వరంగ సంస్థలలో అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు, అందులో భాగంగా సింగరేణి సంస్థలో సైతం అన్ని గనులు, విభాగాలలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర విజిలెన్స్ కమిషన్ ఆదేశానుసారం 1987 వ సంవత్సరంలో సింగరేణిలో విజిలెన్స్ విభాగం ఏర్పాటు చేసినట్లు, చీఫ్ విజిలెన్స్ అధికారి, బి వెంకన్న ఐఆర్టిఎస్ ఆధ్వర్యంలో ఈ విభాగం పనిచేస్తుందన్నారు. అవినీతికి వ్యతిరేకంగా ఉద్యోగులందరినీ చైతన్యపరచి, దేశ ప్రగతికి అవరోధమైనా అవినీతి నిర్మూలనలో వారిని భాగస్వామ్యం చేయడమే వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. సింగరేణిలో జరుగు అక్రమాలను విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేయగలరని, వారి వివరాలను గోప్యంగా ఉంచబడతాయన్నారు. అవినీతి వలన దేశానికి, సంస్థలకు జరుగు నష్టాలను గుర్తించి, అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడినప్పుడే అవినీతిని అంతం చేయగలమని తెలిపారు. వారోత్సవాల సందర్భంగా కార్మికులకు, అధికారులకు వ్యాసరచన పోటీలు, సింగరేణి పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు వకృత్వ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం విజిలెన్స్ సమగ్రత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జీఎం విజయ్ కుమార్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సిఎంఓఏఐ ఏరియా జాయింట్ కార్యదర్శి రవి, సీనియర్ పిఓ సత్యనారాయణ, జీఎం కార్యాలయ ఉన్నత అధికారులు, హెచ్ఓడీలు, అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# లక్కీడ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 27:**

నూతన మద్యం పాలసీ విధానం ప్రకారం లక్కీ డ్రా పద్ధతిన మద్యం దుకాణాలు కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ మండలం శ్రీరాంపూర్ లో గల పివిఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన లక్కి డ్రా కార్యక్రమానికి ఆబ్కారీ, మద్య నిషేధ శాఖ అధికారి నంద గోపాల్, మంచిర్యాల ఎసిపి ప్రకాష్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన మద్యం పాలసీ విధానం ద్వారా దుకాణాలు కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మద్యం దుకాణాల కొరకు 1 వేయి 712 దరఖాస్తులు వచ్చాయని, 73 దుకాణాలకు లక్కీ డ్రా తీయడం జరిగిందని తెలిపారు. నూతన మద్యం పాలసీ నియమ, నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా



ఏర్పాట్లు చేయడం జరిగిందని, దుకాణాల వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన దరఖాస్తుదారుల సమక్షంలో లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేయడం జరిగిందని, లక్కీ డ్రా కోసం వినియోగించిన టోకెన్ లను అందరికీ చూపిస్తూ, పారదర్శకంగా ప్రక్రియ ప్రారంభం నుండి చివరి వరకు ఫొటో, వీడియో చిత్రీకరణ చేయడం జరిగిందని, టోకెన్ కలిగి ఉన్న వారిని మాత్రమే లోపలికి అనుమతించడం జరిగిందని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దుకాణం పొందిన వారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపణా నిర్ణీత రుసుము చెల్లించేందుకు వీలుగా వేదిక వద్దనే అవసరమైన కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ అకాల మృతి

### ప్రభుత్వం ఆదుకోవాలనీ యూనియన్ నేతల డిమాండ్

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి:అక్టోబర్: 27.**



నారాయణపేట మండలం చిన్నచిత్రం గ్రామ ఉపాధిహామీ పథకం లో పని చేస్తున్న క్షేత్ర సహాయకులు నరేష్ అకాల మృత్యువాత పడ్డారని కుటుంబాని ప్రభుత్వం ఆదు కోవాలని సిఐటియు. జిల్లా కార్యదర్శి బండమీది బల్ రామ్ క్షేత్ర సహాయకుల యూనియన్ నాయకులు కాశీనాథ్,భీమ్షప్ప,చన్నప్పలు డిమాండ్ చేసారు. సోమవారం రోజు వారు చిన్నజత్రం గ్రామములో మృతుడి నివాసం కు వెళ్లి బౌతికకాయంకు పూలమాల వేసి నివాళు ళులు అర్పించారు. క్షేత్ర సహాయకులు తమవంతుగా మృతుడి కుటుంబముకు 10 వేల రూపాయాలు ఆర్థిక సహాయం అందజేసారు. నరేష్ విధుల పట్ల అంకిత బావంతో పనిచేశారని నారాయణపేట మండల ఉపాధి హామీ పథకం ఎ.పి.ఓ మొగులప్ప తెలియజేషారు. నరేష్ 30 సంవత్సరాల వయస్సులోనే మన నుండి దూరం కావటం బాధకరమన్నారు. నరేష్ బౌతిక కాయముకు నివాళులు అర్పించిన వారిలో క్షేత్ర సహాయకుల నాయకులు ప్రసాద్,డి కృష్ణయ్య,మాణిక్యప్ప, నర్సింహారెడ్డి,రేణుక,భాగ్యమ్మ,బాలకిస్తప్ప,నగేష్ తదితరులు ఉన్నారు.

# కొల్లంపల్లిలో సర్వధర్మ సమ్మేళనం

### ,ఘనంగా 551 వ ఉర్సు షరీఫ్ నిర్వహణ.

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎం పి డీకే అరుణ, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ డాక్టర్ వినీత్,

**అక్షర కలం/ నారాయణపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ : 27**

నారాయణపేట జిల్లా కొల్లంపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం హాజరత్ సయ్యద్ షా అహ్మద్ ఖతల్ హుస్సేని అశ్రఫి జలాలి 25వ సర్వ ధర్మ సమ్మేళనం మరియు 551వ ఉర్సు షరీఫ్ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీ డీకే అరుణ పూలమాలలు సమర్పించి, ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎం పి డీకే అరుణ, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా ఎస్పీ, డాక్టర్ వినీత్,మాట్లాడుతూ ు "ఇలాంటి ఉర్సు, సర్వధర్మ



సమ్మేళనాలు సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం, మానవతా విలువలను ప్రోత్సహిస్తాయి. ప్రతి మతం ప్రేమ, శాంతి, సహనానికి సంకేతం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులతో పాటు హిందూ, క్రైస్తవ, సిక్కు తదితర మతాల ప్రముఖులు కూడా పాల్గొన్నారు. భక్తులు దూరదూరాల నుండి విచ్చేసి హాజరయ్యారు.దర్గా పరిసరాలు దీపాల కాంతులతో అలరించాయి. భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సమ్మేళనం సందర్భంగా అఖిల మత ప్రార్థనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు నిర్వహించారు. గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో దర్గా పీఠాధిపతి సయ్యద్ జలాల్ హుసేని, డాక్టర్ సయ్యద్ హైమద్ హుసేని, మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి,బిజెపి జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతంగ్ పాండు రెడ్డి, భీష్మ రాజ్ ఫౌండేషన్ అధినేత, కే. రాజ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ప్రదీప్ గౌడ్ , అశ్రుఫియా ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు,వివిధ మత పెద్దలు, రాజకీయ ప్రముఖులు ఎత్తున పాల్గొన్నారు.

# పోస్ట్ ఆఫీస్ ను మార్చాలంటూ మున్సిపల్ కమిషనర్ కు వినతి

**చిట్యాల : అక్షర కలం, , ప్రతినిధి**



నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ జనావాసాల్లో ఉండడం వల్ల అక్కడ నివాసం ఉండే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే పోస్ట్ ఆఫీస్ ను మరో చోటికి మార్చాలని కోరుతూ కాలనీవాసులు సోమవారం మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ప్రతి నెల ఆసరా పింఛన్ల కోసం వచ్చే లబ్ధిదారులు అక్కడ ఉన్న పరిసర ప్రాంతాలను వివిధ రకాలుగా కలుషితం చేయడం వల్ల మాకు, మా పిల్లలకు ఆరోగ్యాలు దెబ్బతిని ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దుస్థితి ఎదురవుతుందని వాపోయారు. అలాగే జనవాసాల మధ్య ఖాళీ గా ఉన్న స్థలాల్లో పిచ్చి మొక్కలు, కంపచెట్లు పెరిగి పందులు, దోమలకు నివాసాలుగా మారిపోయాయని దీనివల్ల డెంగ్యూ, మలేరియా, బోదకాలు వంటి వ్యాధులు ప్రభలే అవకాశం ఉందన్నారు. కాబట్టి వెంటనే పోస్ట్ ఆఫీస్ కార్యాలయాన్ని మరో ప్రాంతానికి మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జమాన్ల కవిత, మందడి కృష్ణవేణి, మందడి హేమలత, గంట్ల రజిత, కుకుడపు లక్ష్మి, సిలువేరు లక్ష్మి, మమతా నాగలక్ష్మి, రమ్య, సుజాత, బొక్క మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం సానుభూతిపరురాలు చెవుల రాములమ్మ మృతి



**అక్షర కలం/ కారేపల్లి:**

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ప్రశ్నించలేని సానుభూతిపరురాలు , చీమలపాడు ప్రాంతంలో సిపిఎం సీనియర్ నాయకులు రాచబంటి పుల్లయ్య అత్తగారైన చెవుల రాములమ్మ వయోభారంతో మరణించారు. చెవుల రాములమ్మ మృతదేహాన్ని సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, మండల కార్యదర్శి కే నరేంద్ర సందర్శించి మృతికి నివాళులర్పిస్తూ సంతాపం తెలియజేశారు. చీమలపాడు ప్రాంతంలో భూస్వాములకు వ్యతిరేకంగా,పోడు సమస్య, కూలి పెంపు పై జరిగిన పోరాటాలలో ప్రజలను కూడగట్టడంలో నాయకులకు అండగా నిలవడంలో రాజీ లేని విధంగా వ్యవహరించారని కొనియాడారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం సీనియర్ నాయకులు రాచబంటి పుల్లయ్య,మధ్యల నాగయ్య,మన్నెం బ్రహ్మయ్య, ఎర్రిపోతు భద్రయ్య,పార్టీ మండల కమిటీ సభ్యులు యనమనగండ్ల రవిబాబు,అజ్మీర శోభన్ బాబు,వల్లబోయిన కొండలరావు, భూక్య శ్రీను, మాలోతు హనుమ, వాంకుడోత్ రామకోటి పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి బాధితులకు అండగా ఉంటూ, ఫిర్యాదుల పై వెంటనే స్పందిస్తూ చట్టపరంగా చర్యలు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్



**అక్షర కలం నల్గొండ**

సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యల పై వచ్చిన దాదాపు 55 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి సమస్యల తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో,బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎస్పీ గారు ఆదేశించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు. అలాగే చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ, శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల,నేరాల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ గారు అధికారులను ఆదేశించారు.

# ములకలపల్లి తహసీల్దార్ కార్యాలయం లో ఏసీబీ కి చిక్కిన గ్రామ పరిపాలనధికారి.



**అక్షర కలం/ ములకలపల్లి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏసీబి డి ఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యం లో ములకలపల్లి లో గ్రామ పరిపాలనధికారి రెడ్ హ్యాండెడ్ గ పట్టివేత.గ్రామ పరిపాలనాదికారి బానోత్ శ్రీనివాస్ నాయక్ పూసుగూడెం వ్యవసాయ భూమి రిజిస్ట్రేషన్ కు సంబంబదించి 60 వేలు లంచం డిమాండ్. 40 తీసుకున్నాడు. మిగతా బాలన్స్ 15 వేలు లంచం తీసుకుంటు ములకలపల్లి తహసీల్దార్ కార్యాలయం లో ఏసీబీ కి చిక్కాడు...

# సబ్ కలెక్టర్ ఆఫీస్ ముందు సి పి ఐ యం ఎల్,మాస్ లైన్ పార్టీ ధర్నా...కంచెల కల్పన

**అక్షర కలం/భద్రాచలం**

భద్రాచలం పట్టణం లో ఉన్న నిరుపేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని పేదలకు స్థలాన్ని కేటాయించాలని ఇతర డిమాండ్స్ తో ఈరోజు సి పి ఎం ఐ యం ఎల్,మాసలైన్ పార్టీ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి కల్పన మాట్లాడుతూ. భద్రాచలం పట్టణంలో పేదలుగా నిరుపేదలుగా ఉన్నటువంటి వారందరినీ గుర్తించి వారికి నీడ నీ ఇవ్వాల్సినంత అవసరం ప్రభుత్వానికి ఉందని ఆమె గుర్తు చేశారు. నిరుపేదలకు కనీసం కట్టుకోవడానికి స్థలం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారిని గుర్తించి ఐదు సెంట్ల భూమిని వారికి కేటాయించి ఇందిరమ్మ ఇల్లుని నిర్మించాలని అన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లులు కట్టి ఖాళీగా వదిలేయడం వలన అనేక అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారుతుందని పేదలను గుర్తించి డబల్ బెడ్ రూమ్ ని కేటాయించాలని ఆమె ప్రభుత్వ అధికారుల్ని కోరారు. ఎవరు అధికారంలో ఉంటే వారి పార్టీ సంబంధించిన కార్యకర్తలు మాత్రమే డబల్ బెడ్ రూములు గాని ఇందిరమ్మ ఇల్లు గాని మంజూరు చేస్తున్నారు అసలైన నిరుపేదలకి అన్యాయం జరుగుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీకి సంబంధించిన నాయకులకు కాకుండా నిరుపేదలను గుర్తించాల్సిన అవసరం ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతిని రాష్ట్ర ప్రభుత్వం మీద ఉందని ఆమె గుర్తు చేశారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించిన వారు కొంతమంది గుత్తాగా అమ్ముకుంటున్నారని వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని డబల్ బెడ్ రూమ్ ఇప్పిస్తామని కొంతమంది నాయకులు మధ్యతరగతి కుటుంబాల దగ్గర నుండి డబ్బులు చేస్తున్నారని వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నిరుపేదల్ని



గుర్తించకుండా డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తే సి పి ఐ యం ఎల్ మాసలైన్ పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదలని గుర్తించి ఖాళీగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్లను స్వాధీనం చేసుకొని అర్హులైన పేద ప్రజలకు పంచి పెడతామని ప్రభుత్వాన్ని, ప్రభుత్వ అధికారులను పంచుతామని ప్రభుత్వాధికాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో. సి పి ఐ యం ఎల్ మాసలైన్ పార్టీ భద్రాచలం డివిజన్ నాయకులు మునిగేలా శివ ప్రశాంత్, దాసరి సాయన్న, నారాయణ, నరసింహారావు నాగమణి షకీరా ప్రసాద్ పద్మ రుక్మి మల్లయ్య వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన మంత్రి తుమ్మల కృషి.. ఖమ్మం నగరానికి

# మంచినీటికి శాశ్వత పరిష్కారం

**రూ.200 కోట్లు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం**

**పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అద్భుత ప్రణాళికలతో మంచినీటి సరఫరా**

**8 నెలలు మున్నేరు నుంచి సురక్షిత నీరు, 4 నెలలు పాలేరు జలాశయం నుంచి**

**గతంలో దానవాయిగూడెం ఫిల్టర్ బెడ్ ద్వారా ఖమ్మం త్రీ టౌన్ కు మంచినీరు**

**ఖమ్మానికి లకారం నుంచి నీటి సరఫరా**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

అపర భగీరధుడు వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కృషి ఫలించింది. ఖమ్మం నగర ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఆయన సంకల్పంకు అడుగులు పడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం నగరానికి సురక్షితమైన తాగునీరు అందించేందుకు శాశ్వత పరిష్కారం కోసం రూ.200 కోట్ల నిధులను విడుదల చేసింది. ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ జీవో నెంబర్.747 తేదీ 25.10.2025 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రాజెక్టు రూపకల్పనతో ఖమ్మం కార్పొరేషన్ ప్రజల కల సాకారం చేసిన అపర భగీరధుడిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖ్యాతి పెరిగింది. ఆయన తపనతో ఈ ప్రణాళిక రూపుదిద్దుకోగా, పెరుగుతున్న జనాభా అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఖమ్మం నగరానికి అద్భుత స్థాయిలో నీటి సరఫరా వ్యవస్థను రూపొందించారు.

### మున్నేరు, పాలేరు నుంచి నీటి సరఫరా...

నగరానికి సంవత్సరమంతా నిరంతరంగా మంచినీరు అందించేలా ప్రణాళిక రూపొందించారు. మున్నేరు నది నుంచి ఎనిమిది నెలలపాటు నీటి సరఫరా జరుగుతుండగా, వేసవి నెలల్లో పాలేరు జలాశయం నుంచి నీరు అందించనున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. ఈ విధంగా రెండు వనరుల ఆధారంగా ఖమ్మం నగరానికి నిరాటంకంగా రక్షిత నీటి సరఫరా జరిగేలా ముందు చూపుతో ప్రణాళికలు చేశారు.



గతంలో దానవాయిగూడెం ఫిల్టర్ బెడ్ ద్వారా త్రీ టౌన్ కు నీరు

గతంలో నగరంలోని త్రీ టౌన్ ప్రాంతాలకు దానవాయిగూడెం ఫిల్టర్ బెడ్ ద్వారా నీటి సరఫరా నిర్వహించబడేది. ఇప్పుడు ఆ వ్యవస్థను మరింత విస్తరించి ఆధునిక సదుపాయాలతో అప్‌గ్రేడ్ చేయనున్నారు.

### ఖమ్మం నగరానికి ప్రధాన వనరుగా లకారం ....

ఇప్పటివరకు ఖమ్మం నగరానికి ప్రధానంగా లకారం ట్యాంకు నుంచే నీటి సరఫరా కొనసాగుతోంది. అయితే, నగర విస్తరణతో పాటు జనాభా పెరగడంతో ప్రస్తుతం ఉన్న వనరులు పూర్తిస్థాయిలో సరిపోవడం లేదు. దీనికి పరిష్కారంగా కొత్త పైపులైన్ వ్యవస్థలు, ఫిల్టర్‌బెడ్‌లు, పంప్‌హౌస్‌లు నిర్మించే ప్రణాళిక సిద్ధమవుతోంది.



ఖమ్మం అభివృద్ధికి పునాది

రక్షిత మంచినీటి సమస్యకు ఈ ప్రాజెక్టు శాశ్వత పరిష్కారాన్ని అందించడమే కాకుండా, భవిష్యత్‌లో ఖమ్మం నగర అభివృద్ధికి పునాది వేయనుంది. మౌలిక సదుపాయాల విస్తరణతో పాటు పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణలో కూడా ఈ ప్రణాళిక కీలక పాత్ర పోషించనుంది.

### మంత్రి తుమ్మల సంకల్ప ఫలితం

గతంలో మంత్రిగా ఉన్నప్పటి నుంచే ఖమ్మం నగర అభివృద్ధి పట్ల తుమ్మల నాగేశ్వరరావు చూపిన చిత్తశుద్ధి, నిరంతర కృషి ఈరోజు ఫలితాలుగా మారాయి. ప్రజల అవసరాలను గుర్తించి, వాటిని తీర్చే దిశగా ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకోవడం పట్ల నగర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి తుమ్మల చూపిన చొరవ, కృషి ఫలితంగా కాంగ్రెస్ సర్కారు 200 కోట్లు కేటాయించిందని, ఖమ్మం నగర ప్రజలు గౌ. ముఖ్య మంత్రికి మరియు మంత్రి తుమ్మలకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్ డివైఎఫ్ఐ లో చేరికలు




**అక్షర కలం/ కారేపల్లి:**

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆదర్ల వినయ్ ఆధ్వర్యంలో గేట్ కారేపల్లి గ్రామంలో డివైఎఫ్ఐ లో యువకులు చేరడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సత్తెనపల్లి నరేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు మాట్లాడుతూ డివైఎఫ్ఐ భారత దేశంలోని అతిపెద్ద యువజన సంఘం అని నిరంతరం యువతీ యువకులు సమస్యల పట్ల మరియు విద్యా, నిరుద్యోగ సమస్యల పట్ల రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న పోరాటాలకు మరియు సామాజిక సేవా కార్యక్రమాలకు మా దేహాలు ముక్కలైన దేశాన్ని ముక్కలు కానివ్వం అనే నినాదంతో దేశవ్యాప్తంగా రాజ్యాంగబద్ధంగా ముందుకు వెళుతున్న డివైఎఫ్ఐ లో యువకులు చేరికలు మంచి శుభ పరిణామం అన్నారు. రానున్న రోజుల్లో విద్యా ఉపాధి అవకాశాలకై డివైఎఫ్ఐ రాష్ట్రవ్యాప్త ఆందోళన కార్యక్రమాలు చేయబడుతున్నామని దానికోసం యువత యువకులు వారి భవిష్యత్తు కోసం పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ నాగుల్ పాషా మండల కార్యదర్శి ఆధర్ల వినయ్ కుమార్, మరియు వేప వంశీ,మేకల బాబు,చెంచు ఈశ్వర్, నాగవరపు చందు,ఉప్పెల అఖిల్, పెరిక ప్రేమ్ కుమార్, బాణాలపల్లి చందు, మర్రి రాకేష్, పాల్గొన్నారు.

**గ్రామ కమిటీ ఎన్నిక**

డివైఎఫ్ఐ గేట్ కారేపల్లి గ్రామ అధ్యక్షుడిగా కుంట విజయ్, కార్యదర్శిగా కాకాటి పృథ్వీ లను గ్రామ జనరల్ బాడీ సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

# స్కాలర్ షిప్ ఫీజు రియంబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలి.

– పేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు ఏబీవీపీ ధర్నా .



**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి :అక్టోబర్ 27:**

రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. విద్యారంగంలో మంచి మార్పులు తీసుకొస్తామని,అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధి కి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తుందన్నారు.గత సంవత్సర బడ్జెట్ లో కేవలం 7% నిధులే కేటాయించిందని వాటిని కూడా పూర్తిగా నిధులు విడుదల చేయలేదన్నారు. రాష్ట్రంలో 90% మంది విద్యార్థులు బీసి,ఎస్సి, ఎస్టి, మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థులు ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్ ల పై ఆధారపడి చదువులు కొనసాగిస్తున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకులాల్లో , ప్రభుత్వం ఏర్పడిన 22 నెలల కాలంలో 83 మంది పేద పిల్లల ప్రాణాలు పోతున్న ప్రభుత్వం నిర్లక్ష్యంగా వెవహరించడం తగదన్నారు. ఈ మరణాలకు ప్రభుత్వానిదే బాధ్యత అన్నారు. ఆర్భాటంగా ప్రారంభించిన కామన్ మెనూ కార్యక్రమం అటకెక్కిందని, రోజుకో చోట ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్, వెంకటేష్, చరణ్ రెడ్డి, ఇంతియాజ్ , వివేకానంద, రేణుక, ఓంకార్, తరుణ్, మురళి విద్యార్థులు జరిగింది.

# నల్గొండ జిల్లాలో మద్యం దుకాణాల ఎంపిక

**లక్కీ డ్రా ద్వారా పారదర్శకంగా నిర్వహించినట్లు**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**అక్షర కలం నల్లగొండ**

సోమవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్స్ లో 2025 -27 సంవత్సరానికి సంబంధించి



జిల్లాలోని( 154) మద్యం దుకాణాలకు వచ్చిన( 4906) దరఖాస్తుల నుండి లక్కీ డ్రా ద్వారా ఎంపిక కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఒక్కో షాపుకు లక్కీ డ్రా ను తీసి దుకాణదారులను ఎంపిక చేశారు . ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మొత్తం 154 మద్యం దుకాణాలకు 4906 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వానికి దరఖాస్తుల ఫీజు రూపేనా 147 కోట్ల 18 లక్షల రూపాయల ఆదాయం వచ్చిందని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల దరఖాస్తుల లో జి హెచ్ ఎం సి తర్వాత నల్గొండ జిల్లా రెండవ స్థానాన్ని పొందిందని అన్నారు.మద్యం దుకాణాల ఎంపిక ప్రక్రియ కార్యక్రమం మొత్తాన్ని వీడియోగ్రఫీ ద్వారా రికార్డు చేయడం జరిగిందని,మద్యం దుకాణాలకు ఎంపికైన వారు సంవత్సరం లైసెన్స్ ఫీజులో 1/6 వ వంతు ఈనెల 28 లోగా చెల్లించాలని చెప్పారు. మద్యం దుకాణాల ఎంపిక కార్యక్రమాన్ని పూర్తి చేసిన అనంతరం నివేదికను ప్రభుత్వానికి పంపడాం జరుగుతుందని ఆమె వెల్లడించారు. కాగా గౌడ సామాజిక వర్గానికి (34 )మద్యం దుకాణాలు, ఎస్సీలకు (14 )ఎస్టీలకు (4) దుకాణాలను కేటాయించడం జరిగిందని ఎక్సయిజ్ సూపరింటిండెంట్ సంతోష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ఎక్సైజ్ అధికారులు ,తదితరులు హాజరయ్యారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి....

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామస్థులు తమ గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక సరిగ్గా



జరగలేదని, ఇండ్లు ఉన్నవారికి ఇళ్ళను ఎంపిక చేశారని, దీనిపై విచారించి ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పిడి హౌసింగ్ కు రాస్తూ నిబంధనల ప్రకారం తగుచర్యలను చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.బోనకల్ మండలం గోవిందాపూర్ గ్రామానికి చెందిన విశ్వేశ్వరరావు సర్వే నెంబర్ 17 స్థలం నెం. 42లో 5 సెంట్లు నివాస స్థలం 1991లో ప్రభుత్వం తన తండ్రి బాలయ్యకి మంజూరు చేసిందని, దీనిని ఇస్రం కుటుంబ రావు అనే వ్యక్తి పంచాయతీ రికార్డులలో అక్రమంగా ఎక్కించుకొని ఆక్రమించుకున్నారని, తన తండ్రి స్థలం తనకు ఇప్పించాలని దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులు, తహసిల్దార్ బోనకల్ మండలంకు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నివేదిక అందించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. సింగరేణి మండలం మాణిక్యారం ప్రాంతానికి చెందిన కొత్తూరి వీరమ్మ తన భర్త కొత్తూరి కృష్ణమూర్తి స్వాతంత్ర్య సమరయోధులు కొంత కాలం క్రితం మృతి చెందారని, తనకు ఇల్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నా నని తనకు ఖమ్మంలో ఇంటి స్థలం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవకాశం మేరకు ప్రతిపాదనలు అందించాలని అన్నారు.ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ , డీఆర్డిఓ ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

# జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న పట్టించుకోనే నాధుడే లేడు .. మానే రామకృష్ణ



అక్షర కలం/ భద్రాచలం

భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకు.. నియోజకవర్గ పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ సూచన మేరకు భద్రాచలంమండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై నియోజకవర్గంలో ఉన్న ప్రధాన రహదారి తక్షణమే బాగు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పార్టీ నాయకులు మానే రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రోడ్లన్నీ విధ్వంసం పాలయ్యాయని, అభివృద్ధి ఆమడ దూరంలో ఉందని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏ వర్గము సంతోషంగా లేదని అన్నారు. నియోజవర్గంలో ఇసుక దోపిడీతో రోడ్లన్నీ పాడైపోయి ప్రజలు నరకయాత అనుభవిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మీనా మేసాలు లెక్కిస్తుందని అన్నారు, భద్రాచలం పట్టణంలో అసంపూర్తిగా అనేక సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని స్థానిక ఐటిడీఏ పి ఓ నిరంతరం వెళ్లే ప్రధాన రహదారి కూడ గుంటల మయం అయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కనీసం పట్టింపు లేకుండా జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నఅభివృద్ధిశూన్యమని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ, ప్రేమ్ కుమార్, కోలా రాజు,బత్తుల నరసింహులు, అయినాల రామకృష్ణ, బాసిపోయిన మోహన్ రావు, అంబటి కర్ర కృష్ణ, పార్టీ నాయకులు కుందూరి అప్పారావు,కాపుల సూరిబాబు, పసుపులేటి రమేష్, ఇమంది నాగేశ్వరరావు, జక్కం గోపి,కొల్లిపాక శివ, ఆకోజు పృధ్వి, తాండ్ర ప్రసాద్, యస్ కే అబ్దుల్ ఖాదర్, చిట్టిమల్ల అనిల్ కుమార్, కల్లూరి శ్రీరాములు,మహిళా నాయకురాలు కావూరి సీతామహాలక్ష్మి,పూజల లక్ష్మి, ప్రియాంక, రవికుమారి కామేశ్వరి,సలోమి, పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కరకట్ట ప్రాంతంలో ప్లాస్టిక్ సేకరణ కార్యక్రమం చేపట్టిన మృణాల్ శ్రేష్ట, పి ఓ. బి రాహుల్

అక్షర కలం /భద్రాచలం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో కరకట్ట ప్రాంతంలో ప్లాస్టిక్ సేకరణ కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. గోదావరి నది తీరానికి అనేక మంది భక్తులు వస్తూ ఉంటారు కావున ఈ యొక్క పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటం మనయొక్క బాధ్యత అని అలాగే భద్రాచలాన్ని ప్లాస్టిక్ రహిత భద్రాచలం గా మనం తీర్చిదిద్దాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, ఐ టిడిఎ. పి ఓ. బి రాహుల్ గ్రామపంచాయతీ, ఈ ఓ శ్రీనివాసరావు , యం ఆర్ ఓ కార్యాలయం సిబ్బంది,డిగ్రీ కాలేజ్ విద్యార్థిని, విద్యార్థులు, పట్టణ ప్రముఖులు మరియు ప్రజలు, యూత్ తదితరులు పాల్గొన్నారు

# కమిషన్ల కోసం పనిచేసే మంత్రులను భర్తరఫ్ చేయాలి

- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని గెలిచివస్తే మంత్రి పదవి ఇస్తానని మోసం చేశారు
- 3 నెలల్లో ప్రభుత్వం కూలిపోవడం ఖాయం
- ఆర్.ఎల్.డి పార్టీ ఆధ్వర్యంలో యువతకు ఉద్యోగ అవకాశాలు
- యువత రాజకీయాల్లోకి రావాలి తెలంగాణను ఏలుకోవాలి
- తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్
- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరుతూ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన రథయాత్ర ఖమ్మం చేరుకుంది

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:




ఖమ్మం: తెలంగాణ రాష్ట్రంలో కమిషన్ల కోసమే పనిచేసే మంత్రులను బర్తరఫ్ చేయాలని తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన రథయాత్ర సోమవారం ఖమ్మం చేరుకుంది. ఈ సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పార్టీ అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం కోసం పనిచేయని వారు నేడు మంత్రులుగా కమీషన్ల కోసమే పని చేస్తున్నారని వారిని వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికై 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలన్నారు. ప్రైవేటు పరిశ్రమల్లో స్థానికులకు 95శాతం ఉద్యోగాలు కల్పించేలా చట్టం చేయాలన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేటు విద్యాసంస్థల్లో 25శాతం పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలన్నారు. రాజీవ్ యువవికాసం పేరిట 5 లక్షల మంది నిరుద్యోగులకు వ్యక్తిగత రుణాలు ఇస్తామని చెప్పిన వాగ్దానాన్ని తక్షణమే అమలు చేయాలన్నారు. అంబేద్కర్ అభయహస్తం పేరిట దళితులకు 12 లక్షల ఆర్థిక సహాయం అందించాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు తులం బంగారం, గృహలక్ష్మీ పథకం క్రింద రూ. 2500లు చెల్లించాలన్నారు. అదేవిధంగా విద్యార్థులకు స్కూటీలు, ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు, ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కాంగ్రెస్ లో గెలిచి వస్తే మంత్రి పదవి ఇస్తానని మోసం చేశారని, మూడు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోబోతుందని జోష్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రథయాత్ర ఖమ్మం చేరుకుందని, మిగతా జిల్లాల్లో కూడా ఈ యాత్ర కొనసాగుతుందని తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ అధికార ప్రతినిధి గౌర బీరప్ప, రాష్ట్ర ఉపాధ్యక్షులు మోత్కూరి వెంకటాచారి, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గంట్యాల నరసింహారావు, ఎస్.కె జానీ మొహమ్మద్ పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తగ విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయాలి... కొప్పుల రవీందర్ డిమాండ్




అక్షర కలం /భద్రాచలం

ఈనెలముప్పై వ తారీకు జరగబోయే రాష్ట్రవ్యాప్త బంద్ విజయవంతం చేయాలని. జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ కోరారు. ఇంజనీరింగ్ ప్రొఫెషనల్ డిగ్రీ పీజీ విద్యాసంస్థలు యూనివర్సిటీలు ఈనెల ముప్పై వ తారీఖు ఎస్ఎఫ్ఐ రాష్ట్రవ్యాప్త బందులో భాగంగా విద్యా సంస్థలు సహకరించాలని ఆయన అన్నారు. విద్యార్థులకు బకాయిలు చెల్లించకపోవడం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, కాలేజీలో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వటానికి కాలేజీ యాజమాన్యాలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వారి యొక్క స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స మెంట్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో పన్నెండు వందల కోట్లు ఫీజు రిమెంబర్స మెంట్స్ ఇవ్వాలని విద్యార్థి సంఘాలు డిమాండ్. చేయగా మూడు వందల కోట్లు దసరాకి ఇస్తామని, మిగిలిన మూడు వందల కోట్లు దీపావళి కి ఇస్తామని, మిగిలిన ఆరు వందల కోట్లు నవంబర్ మొదటివారంలోగ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ ఈరోజు దాకా ఒక్క రూపాయి కూడా కాలేజీ యజమాన్యం ఖాతాలో పడింది లేదు. కావున ముప్పై వ తారీకున జరగబోయే ఎస్ఎఫ్ఐ రాష్ట్రవ్యాప్త బందును విజయవంతం చేయాలని కోరుతున్నాము. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ ఫీజు రియంబర్స్ మెంట్స్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని. ఫీజు బకాయిలతో సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వాలని. సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఫీజులను డిమాండ్ చేసే విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇంజనీరింగ్ మరియు ఆల్ ప్రొఫెషనల్ డిగ్రీ విద్యాసంస్థలు యూనివర్సిటీల రాష్ట్ర బంద్ విజయవంతం చేయాలని ఆయనకోరారు. ఈ కార్యక్రమంలో దేవా, సురేష్ కుమార్, అనిల్, కార్తీక్, శివకుమార్, ప్రభాకర్, అంజలి, దీపిక, నందిని తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల మహా ధర్నాను విజయవంతం చేయండి .

## బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్.

అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి- అక్టోబర్- 27

42శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ దగ్గర నవంబర్ ఒకటో తేదీన బీఎస్పీ ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ కోరారు.సోమవారం మక్తల్ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బీసీ రిజర్వేషన్ ధర్నా వాల్ పోస్టర్ విడుదల చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నాడు బీసీ రిజర్వేషన్ కొరకు బీఎస్పీ పోరాటం చేయడంతోనే 27శాతం రిజర్వేషన్లు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.నాడు బీసీ రిజర్వేషన్ల కు వ్యతిరేకంగా బీజేపీ పార్టీ దేశ వ్యాప్త ఉద్యమం చేసి నేడు బీసీల ఓట్ల కోసం డ్రామాలా డుతుందని పేర్కొన్నారు.కాంగ్రెస్



పార్టీకి బీసీల పట్ల ఏమాత్రం చిత్తలేదని,కేవలం బీసీ కులాలను ఓటు బ్యాంకుగా వాడుకొని అధికారం చెలాయిస్తుందన్నారు. బీసీలకు రాజ్యాధికారం బీఎస్పీ ద్వారానే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ఈసి మెంబర్ జుట్ల నరేందర్,జిల్లా ఇంచార్జ్ గువ్వల తిరుపతి,జిల్లా కార్యదర్శి బండారి చంద్రశేఖర్,మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు కేవీ నరసింహ ఇంచార్జ్ పాలెం వెంకటయ్య,,ప్రధాన కార్యాదర్శి మల్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్,బీఎస్పీ నాయకులు అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# - రైల్వే ప్రాజెక్టు పై ప్రజలను తప్పుదోవ పట్టించవద్దు.

- రిపోర్టర్లు అవగాహనతో వార్తలు రాయాలి.
- వికారాబాద్ కృష్ణ రైల్వే లైన్ కేంద్ర ప్రభుత్వానిది.
- మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ.



అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి: అక్టోబర్:27.

రైల్వే ప్రాజెక్టులు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో జరుగుతాయని రైల్వే ప్రాజెక్టులపై ప్రజలను ఎవరు తప్పుదోవ పట్టించొద్దని మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ కోరారు. సోమవారం నారాయణపేట మండల పరిధిలోని కొల్లంపల్లి గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కొందరు అవగాహన లేని రిపోర్టర్లు రైల్వే ప్రాజెక్టు పై ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. కృష్ణ వికారాబాద్ రైల్వే ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఆమె పేర్కొన్నారు. దీనికోసం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కేంద్రం పై, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ తో పలుమార్లు ఒత్తిడి తెచ్చి ఈ ప్రాజెక్టు కోసం రూ.2196 కోట్లు నిధులు కావాలని అడగగా దాన్ని మంజూరు చేయించాను అన్నారు. అయితే ఈ ప్రాజెక్టు కోసం భూసేకరణ చేయడం రాష్ట్ర ప్రభుత్వాన్ని దేనని, భూమి సేకరించి ఇస్తున్నంతమాత్రాన ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టదని, దాని నిర్వహణ కూడా చేపట్టడం సాధ్యం కాదని తెలిపారు. మీడియాలో ఈ ప్రాజెక్టుపై అవగాహన లేని వార్తలు కొందరు రిపోర్టర్లు రాస్తున్నారని, పత్రికల యాజమా న్యాలు కూడా అవి ఎలా ప్రచురిస్తున్నారో అర్థం కావడం లేదని,అబద్ధాలు చెప్పే రిపోర్టర్లు ఎందుకు ఉన్నారో అర్థం కావటం లేదన్నారు. గతంలో ఏళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా అప్పటి నాయకులు రైల్వే లైన్ నువ్ఎందుకు సాధించలేదన్నారు. మోదీ ప్రభుత్వంలో ఎందుకు మంజూర అయిందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. దేశంలో రైల్వే విస్తరించాలని, సామాన్యులకు ప్రయాణం అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో ప్రతి రైల్వే స్టేషన్ ను ఎయిర్పోర్ట్ తరహా మాదిరిగా ఆధునికరిస్తున్నామని పేర్కొన్నారు కొందరు వికారాబాద్ కొడంగల్ రైల్వే లైన్ అంటూ ప్రచారం చేస్తున్నారని. మరి సపరేట్గా సీఎం లగచర్ల మెడికల్ హబ్ కోసం ఏర్పాటు చేస్తున్నారేమో తనకు తెలియదని చెప్పారు. త్వరలో రైల్వే పనులు ప్రారంభమవుతాయని ఈ ప్రాంతం అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లపై కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టించి జిమ్మిక్కులు చేస్తుందని విమర్శించారు. మొదట రాష్ట్ర ప్రభుత్వం రోడ్లు బాగు చేసే వాటిపై దృష్టి సాధించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రతన్ పాండు రెడ్డి, సత్య యాదవ్, తిరుపతి రెడ్డి, సాయిబన్న తదితరులు ఉన్నారు.

# మరికల్ మండల ఎంపీడీవో గా జంగం పృథ్వీరాజ్ బాధ్యతల స్వీకరణ .

అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి,అక్టోబర్, 27,

నారాయణపేట జిల్లాలోని మరికల్ మండలం ఎంపీడీవో గా జంగం పృథ్వీరాజ్ సోమవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఎంపీడీవోకు శాలువలతో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇక్కడ ఇంచార్జ్ ఎంపీడీవో గా పనిచేసినటువంటి కొండన్న బదిలీపై ఉట్కూరు వెళ్లారు. ఈ విషయమై నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన పృథ్వీరాజ్ మాట్లాడుతూ కార్యాలయ సిబ్బంది తనకు సహకరించాలని, మండల ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ పథకాలు అందరికీ అదే విధంగా చూస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.



# కంది సూర్యనారాయణ - సుగుణ దంపతులకు జీవన సాఫల్య పురస్కారం





**అక్షర కలం నల్గొండ**

ధన్వంతరి పరివార్ తెలంగాణ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో ధన్వంతరి జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజ సేవలో బాగంగా వైద్య రంగ అభివృద్ధిలో జిల్లా కేంద్రానికి చెందిన కంది సూర్యనారాయణ చేస్తున్న వైద్య రంగ, సామాజిక సేవలకు గుర్తింపుగా కంది సూర్యనారాయణ%-% సుగుణ దంపతులను చత్తీస్‌గౌడ్ వైశాలి ఎమ్మెల్యే రి కేస్ సెన్, ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంక్షేమ అబివృద్ధి సంస్థ చైర్మన్ రుద్రకోటి సదాశివంల ఆద్వర్యంలో సన్మానించి వారికి జీవన సాఫల్య పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ ఎం బాగయ్య, అసల్క్ ర్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ అభయ్ శ్రీరామ్, ధన్వంతరి పరివారం బృందం, దుగ్యాల అశోక్, దుగ్యాల ప్రేమ్ నాథ్, నేలపట్ల చంద్రశేఖర్, కంది హనుమాన్ ప్రసాద్, కపిల్ ప్రసాద్,సాయి తేజ, మంజుల, కవిత, ఉల్లాస్ పాల్గొన్నారు.

# ధన్వాడ మండల ఎంపీడీవో గా షేక్ మిర్జా అఫ్జల్ బాధ్యతల స్వీకరణ.

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి: అక్టోబర్: 27,**





నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండలం ఎంపీడీవో గా షేక్ మిర్జా అఫ్జల్ బాధ్యతలు సోమవారం స్వీకరించారు. గతంలో ఇన్చార్జిగా ఎంపిటిఓ గా కొనసాగుతున్న వెంకటేశ్వర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఇట్టి స్థానంలో ధన్వాడ మండల ఎంపీడీవో గా షేక్ మిర్జా అఫ్జల్ సోమవారం నాడు బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ధన్వాడ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శుల, కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో, శాలువలు, పూలమాలలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సూపర్డెంట్ వెంకటేశ్వర రెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు**

**సూర్యాపేట అక్షర కలం**



సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని ఎన్ఐసి హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా అదనప కలెక్టర్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును ప్రతి కార్యాలయంలో ఒక రిజిస్టర్ నిర్వహించి దానిలో నమోదు చేయాలని సూచించారు. ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత నిస్తూ వారం రోజుల్లో పరిష్కరించాలని లేనియెడల ఎందుకు పరిష్కారం చేయలేరో కారణాలు అర్జీదారులకు తెలియజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.రాబోయే రెండు రోజులు జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులను అవగాహన పరచాలని,ధాన్యం కొనుగోలు కేంద్రాలాల్లో వడ్లు తడవకుండా తగినట్లు ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులు కొనుగోలు కేంద్రాలలో అందుబాటులో ఉండాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో భూ సమస్యలకు చెందిన 9 దరఖాస్తులు, వివిధ ఎంపీడీవోలకు 5 దరఖాస్తులు, జిల్లా పంచాయతీ అధికారికి 4 దరఖాస్తులు,ఇతర శాఖలకు చెందిన 18 దరఖాస్తులు మొత్తం 36 దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించుటకు సంబంధిత అధికారులకు పంపడం జరిగిందని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డిఓ వేణుమాధవ్, సిపిఓ కిషన్, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ వెల్ఫేర్ అధికారులు నరసింహారావు, దయానందరాణి, శంకర్ శ్రీనివాస్ నాయక్, హౌసింగ్ పిడి సిద్ధార్థ, అధికారులు సిబ్బంది తదితరులు హాజరయ్యారు.



# లక్కీడ్రా ద్వారా పారదర్శకంగా మద్యం దుకాణాల ఎంపిక

**సూర్యాపేట జిల్లాలో 93 షాపులు లక్కీ డ్రా ద్వారా ఎంపిక**

**93 మద్యం దుకాణాలకు 2771 టెండర్ల దాఖలు**

**ప్రభుత్వ నిబంధనల ప్రకారమే మద్యం దుకాణాలు నిర్వహించాలి- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్.**

సూర్యాపేట అక్షరకలం




రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లాలో లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాలను పారదర్శకంగా ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. సోమవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. లక్కీ డ్రా అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహించామని స్పష్టం చేశారు. 2025- 27 సంవత్సరానికి సంబంధించి జిల్లాలో మొత్తం 93 దుకాణాలు ఉన్నాయని, వాటిలో గౌడ్లకు 27 షాప్ లు,ఎస్సీ లకు 10 షాప్ లు , ఎస్ టి లకు చెందిన 3 షాప్ లు రిజర్వేషన్ ప్రకారం కేటాయించామని వెల్లడించారు. సెప్టెంబర్ 26 వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరణ మొదలుపెట్టామని, దరఖాస్తులు అక్టోబర్ 23 వరకు స్వీకరించామని తెలిపారు. మొత్తం 2771 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. లక్కీ డ్రా లో మద్యం షాపులు పొందిన వారు డిసెంబర్ 1 వ తేదీ నుండి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు నిర్వహించవచ్చని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణాలు నిర్వహించాలని ఆదేశించారు. మద్యం షాపులు పొందిన వారు నిర్దేశించిన సమయంలో గా లైసెన్స్ ఫీజు చెల్లించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి లక్ష్మానాయక్, ఎక్సైజ్ సి ఐ లు మల్లయ్య, శంకర్, నాగార్జున రెడ్డి, రజిత, స్టీఫెన్ సన్, ఎస్ ఐ లు, సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# ధన్వాడలో ఘనంగా అంబా భవాని ఆలయ ప్రతిష్టాపన మహోత్సవం



**అక్షర కలం/ నారాయణపేట జిల్లా ప్రతినిధి:అక్టోబర్- 27.**

నారాయణపేట జిల్లా మండల కేంద్రమైన ధన్వాడలోని శ్రీ అంబా భవాని ఆలయంలో సోమవారం ఆలయ ప్రతిష్టాపన మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.దన్వడ ఎస్సై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారి ప్రభాకర్ తో పాటుగా ఎస్ ఎస్ కె సమాజ్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ వెంటనే చెల్లించండి

**రిటైర్డ్ ఉద్యోగుల సంఘం డిమాండ్**



**అక్షరకలం నల్గొండ**

అక్టోబర్ 2024, 2025 మార్చి నుండి నేటి వరకు పదవి విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రయోజనాలు అందలేదని, ఏడాదిన్నరగా పెన్షన్ తప్ప ఇతర బెనిఫిట్స్ రావడం లేదని, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు ఇప్పించాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బిక్షపతి, కన్వీనర్ గణేష్ లు డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇప్పించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రిటైడ్ ఉద్యోగులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డిలకు వినతి పత్రాలు అందజేసిన మా సమస్యలు పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. ఉద్యోగుల బెనిఫిట్స్ రాక పిల్లల పెండ్లిళ్లు చేయలేక, ఇండ్లు కట్టుకోలేక, పిల్లల చదువుల కోసం చేసిన అప్పులు కట్టలేక మానసిక వేదనతో అనేక రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ బాధను అర్థం చేసుకొని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి బకాయిలను వెంటనే ఇప్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినపత్రాన్ని జిల్లా కలెక్టర్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి, జి. శ్రీ రాములు, లింగయ్య శ్రీరాములు, సిహెచ్ సదానందం, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఎస్.రాములు, బి.సుజాత, ముజాహిద్ అలీ, యాదగిరి కిషన్ రావు, ధనంజయ,లక్ష్మి నరసింహరావు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సత్వర న్యాయం అందించాలి...

**- వృత్తి యందు నిబద్ధత, బాధ్యత ( కమశిక్షణగా విధులు నిర్వహించాలి...**

**- మండలాల అభివృద్ధిలో ఎంపీడీవోల పాత్ర కీలకం కలెక్టర్...**

**- మెదక్ నూతన ఎంపీడీవోలుగా బాధ్యతలు చేపట్టిన వారితో జిల్లా కలెక్టర్ చిట్ -చాట్...**





**మెదక్, అక్టోబర్ 27 (అక్షర కలం):-**

పేద ప్రజలకు సత్వర న్యాయం అందించాలని, వృత్తి యందు నిబద్ధత క్రమశిక్షణ, బాధ్యత గా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోలుగా సూచించారు.సోమవారం మెదక్ జిల్లా పరిషత్ కార్యాలయంలో మెదక్ జిల్లాకు నూతన ఎంపీడీవోలుగా ఎంపికైన 07 బాధ్యతలు స్వీకరణ. కార్యక్రమంలో కలెక్టర్ హాజరయ్యారు. వారితో సమావేశమై ముఖ్యమైన సలహాలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలాల అభివృద్ధిలో ఎంపీడీవోలు పాత్ర కీలకంగా ఉంటుందని, పారదర్శక పాలనే లక్ష్యంగా ముందుకు పోతూ ప్రభుత్వ ఆదేశాలు తూచా తప్పకుండా పాటిస్తూ విధులు నిర్వహించాలని, సూచించారు.కొత్తగా కేటాయించబడిన ఎంపీడీవో పేర్లుబాధ్యతలు చేపట్టిన వారిలో తూప్రాన్ శాలిక తేలు), నార్సింగి (ప్రీతి రెడ్డి), వలుస శ్రేయంత్ హవేలీ ఘన్పూర్, బానోత్ ప్రవీణ్ (చిలిపిచేడ్), వేద ప్రకాశ్ రెడ్డి (అల్లాదుర్గ్) ఈ ఐదు మంది అపాయింట్మెంట్ ఆర్డర్స్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా సోమవారం బాధ్యతలు స్వీకరించడం జరిగింది.

# మరికల్ మండల ఎంపీడీవో గా జంగం పృథ్వీరాజ్ బాధ్యతల స్వీకరణ .

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి,అక్టోబర్, 27,**



నారాయణపేట జిల్లాలోని మరికల్ మండలం ఎంపీడీవో గా జంగం పృథ్వీరాజ్ సోమవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఎంపీడీవోకు శాలువలతో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇక్కడ ఇంచార్జ ఎంపీడీవో గా పనిచేసినటువంటి కొండన్న బదిలీపై ఉట్కూరు వెళ్లారు. ఈ విషయమై నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన పృథ్వీరాజ్ మాట్లాడుతూ కార్యాలయ సిబ్బంది సహకరించాలని, మండల ప్రజలకు అందుబాటులో ఉండి సహకరిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లాటరీ ద్వారా పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపు ఖరారు... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా జిల్లాలో మద్యం షాపులు కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.సోమవారం స్థానిక సీక్వెల్ రిసార్ట్స్ లో నిర్వహించిన మద్యం (ఏ4) షాపుల కేటాయింపు ప్రక్రియలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 116 ఏ4 మద్యం షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్థులకు 18, ఎస్సీలకు 14, ఎస్టీ లకు 8 రిజర్వ్ చేయగా, మిగతా 76 షాపులను ఓపెన్ టు ఆల్ గా కేటాయించి, అన్ని షాపులకు లాటరీ ద్వారా కేటాయింపులు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 116 ఏ4 మద్యం షాపులకు గాను 4430 దరఖాస్తులు వచ్చాయని, అధికంగా గెజిట్ సీరియల్ నెం. 27 నకు 75, అత్యల్పంగా గెజిట్ నెం.లు 73, 75 లకు 24 చొప్పున దరఖాస్తులు అందినట్లు తెలిపారు. దరఖాస్తుదారుల సమక్షంలో ప్రతి షాపుకు లక్కీ డ్రా తీస్తూ, పారదర్శకంగా లాటరీ పద్ధతిన మద్యం షాపుల కేటాయింపు ఖరారు చేశామన్నారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా మద్యం షాపుల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. లక్కీ డ్రాలో అదృష్టం వరించి, మద్యం షాపులను దక్కించుకున్నవారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు, మద్దతుదారులు హాజరుకావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. వచ్చినవారికి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, మొబైల్ టాయిలెట్లు, వైద్య శిబిరం తదితర సదుపాయాల కల్పన చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తావులేకుండా రిసార్ట్ తో పాటు, పరిసర ప్రాంతాల్లోనూ పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు. మద్యం షాపుల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి. జనార్ధన్ రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి. నాగేంద్ర రెడ్డి, సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు వేణుగోపాల్ రెడ్డి, తిరుపతి, ఎక్సైజ్ సిఐ కృష్ణ, ఎక్సైజ్ సిబ్బంది, పాల్గొన్నారు.



# అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా భారీ బైక్ ర్యాలీ....



**మెదక్, అక్టోబర్ 27 (అక్షర కలం):-**



మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయం నుండి సోమవారం రాందాస్ చౌరస్తా మీదుగా వెల్కమ్ బోర్డు వరకు ప్రారంభమైన భారీ బైక్ ర్యాలీ, తిరిగి రాందాస్ చౌరస్తా వద్ద ముగిసింది. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ మాట్లాడుతూ, మెదక్ జిల్లాలో విధి నిర్వహణలో 14 మంది పోలీసులు ప్రాణాలు అర్పించారు. అదేవిధంగా, ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా సెంట్రల్ మరియు రాష్ట్ర పోలీస్ విభాగాల 191 మంది సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించారు. ఈ బైక్ ర్యాలీ ద్వారా మన అమరవీరులను స్మరించుకుంటూ, వారి త్యాగం వెలకట్టలేనిదని గుర్తుచేసుకుంటు సాగింది, వారి సేవలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ శ్రీ ప్రసన్న కుమార్ , ఏఆర్ డీఎస్పీ శ్రీ రంగా నాయక్ , మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ మహేష్ , ఎస్బీ ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్. సందీప్ రెడ్డి , ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది మరియు స్థానిక యువత పాల్గొన్నారు.

# 22 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదు...!!!

- నారాయణపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ ఎస్ పార్టీ పేట జిల్లా అధ్యక్షులు ఎస్ ఆర్, రెడ్డి.



**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి:అక్టోబర్,27**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజనలో సోమవారం నారాయణపేట అసెంబ్లీ మాజీ శాసనసభ్యులు ఎస్.రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో, కార్పొరేటర్ ఎం.ఎ. షఫీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం డ్రైవర్లకు మరియు గిగ్ మరియు ప్లాట్ ఫామ్ వర్కర్లకు స్విగ్గి, జొమాటో, అమెజాన్, ఫ్లిప్కార్ట్, డెలివరీ బాయ్స్, ఓలా, ఉబర్, రాపిడో, ఆటో మరియు క్యాబ్ డ్రైవర్లుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చని ఈ ప్రభుత్వానికి ఓటు వేయరాదని ప్లకార్డులతో ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (బి ఆర్ టి యు) రాష్ట్ర అధ్యక్షులు అత్తినమోని నాగేష్ కుమార్, కార్యవర్గ సభ్యులు, డ్రైవర్లు, డెలివరీ బాయ్స్, మరియు ఉపాధ్యక్షులు రఫియుద్దీన్, రాజు యాదవ్, నరేందర్ గౌడ్, కనకయ్య, రాజు గౌడ్, సుమన్, షఫీ, ఇమ్రాన్, సురేష్, సురేందర్, సాబేర్ రుద్దీన్ తో పాటు డ్రైవర్స్ మిత్రులు డెలివరీ బాయ్స్, మరియు నారాయణపేట జిల్లా నాయకులు, పాల్గొనడం జరిగింది.

# ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టండి

ఎరెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్



**అక్షరకలం నల్గొండ**



ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి విద్యార్థులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ సందర్భంగా ఆయన జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై జిల్లా అధికారులు ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలని, ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని చెప్పారు. దీనివలన ఫిర్యాదుదారులకు మేలు కలుగుతుందని, ఎంతో దూరం నుండి సమస్యల పరిష్కారానికై ఫిర్యాదుదారులు నల్గొండ జిల్లా కేంద్రానికి వస్తారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కాగా ఈ సోమవారం మొత్తం (98 )ఫిర్యాదులు రాగా, జిల్లా అధికారులకు (53) రెవెన్యూ శాఖకు (45 )ఫిర్యాదులు వచ్చాయి. గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, దేవరకొండ, చండూరు ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

రైతులు నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

దాన్యం కొన్న వెంటనే మిల్లులకు పంపించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశం

కనగల్ మండలం లో కొనుగోలు కేంద్రాల తనిఖీ

ఏపిఎం, సెంటర్ ఇన్చార్జి లకు షో కాజ్ నోటీసులు

**అక్షరకలం నల్గొండ**



ఈ వానా కాలం ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా, కనగల్ మండలం, పగిడిమర్రి లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఇటీవల కురిసిన వర్షానికి ధాన్యం తడవడం పట్ల ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఏపిఎం, సెంటర్ ఇన్చార్జి లకు షో కాజ్ నోటీసులు జారీ చేశారు.వర్షాలను దృష్టిలో ఉం చుకొని ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పదేపదే హెచ్చరించి నప్పటికీ నిర్లక్ష్యం వహించినందుకుగాను పై చర్యలు తీసుకున్నారు. దాన్యం సేకరణలో ఎవరు నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని హెచ్చరించారు. పగిడిమర్రిలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం సరైన స్థలంలో లేనందున తక్షణమే ఇతర ప్రదేశానికి మార్చాలని, ఇందుకుగాను అనువైన ప్రభుత్వ స్థలాన్ని చూడాలని తహసిల్దార్ పద్మను ఆదేశించారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ప్రతిరోజు ధాన్యం తేమశాతాన్ని పరీక్షించాలన్నారు. ధాన్యాన్ని కొని తూకం వేసిన తర్వాత జాప్యం చేయకుండా వెంటనే లారీలలో లోడ్ చేసి మిల్లులకు పంపించాలన్నారు. జాప్యం చేస్తే అటు రైతుకు, ఇటు మిల్లర్లకు ఇబ్బంది కలుగుతుందన్నారు. మిల్లర్లు కూడా మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్లోడ్ చేసుకోవాలని చెప్పారు. రైతులు తాలు,తరుగు లేకుండా సరైన తేమశాతంతో పూర్తి నాణ్యత ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. మొంత తుఫాన్ కారణంగా రానున్న రెండు, మూడు రోజులు వర్షాలు వచ్చే సూచన ఉన్నందున కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కప్పి ఉంచాలని, ఎండ వచ్చినప్పుడు మాత్రమే ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలని, సరైన తేమ, నాణ్యత ప్రమాణాలతో ఉంటే వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, డిఎస్ఓ వెంకటేశం, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, తహసిల్దార్ పద్మ, ఎంపీడీవో, ఏపిఎం ఉన్నారు.

# సొంతిల్లు నిర్మాణం ప్రతి ఒక్కరి కల

ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్

పార్టీలకతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి

మర్రిగూడలో పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం

**అక్షరకలం నల్గొండ**






సొంతింటి నిర్మాణం ప్రతి ఒక్కరి కల అని గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ అన్నారు. సోమవారం నల్గొండ పట్టణ పరిధిలోని 14వ వార్డు మర్రిగూడలో నూతి లక్ష్మయ్య దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని పిడి రాజ్ కుమార్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డిలు ప్రారంభించారు. ఇందిరమ్మ ఇంటిని త్వరితగతిన పూర్తి చేసుకున్నందుకు ఈ సందర్భంగా లబ్ధిదారులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులంతా సకాలంలో ఇంటి నిర్మాణం పూర్తి చేస్తే వారికి బిల్లు కూడా త్వరగా వస్తుందన్నారు. 14వ వార్డులో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని కోరారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో 14వ వార్డులోని మర్రిగూడ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని అన్నారు. పార్టీలకతీతంగా ఇండ్లు లేని వారందరికీ ఇండ్లు మంజూరు అవుతాయని తెలిపారు.ఇప్పటివరకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు మొత్తం పూర్తి అయితే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు ప్రొసీడింగ్ తీసుకున్న వారంతా తప్పనిసరిగా ఇల్లు కట్టుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇందిరమ్మ ఇండ్లు పూర్తి అయ్యేంతవరకు తమ వంతు సహకారం అందించాలని అన్నారు.మర్రిగూడలో కొన్ని కాలనీలలో మిగిలి ఉన్న సిసి రోడ్లను వేయిస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా 14వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించి మర్రిగూడ అభివృద్ధికి అన్ని విధాలుగా తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ బొజ్జ శంకర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గురిజ వెంకన్న, కాంగ్రెస్ నాయకులు చంద్రారెడ్డి, నాగిరెడ్డి, జాన్ రెడ్డి, సుంకరబోయిన మధు, మర్రి సత్తయ్య, సాయి, వినేష్, వెంకన్న,సైదులు. ఇస్తారి, రాములు, సుధాకర్, రవి, సైదులు, మహేందర్, చిరంజీవి, ఎల్లేష్, లక్ష్మీనారి తదితరులు పాల్గొన్నారు.

# లక్కీ డ్రా కు భారీ బందోబస్తు..

- లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు....
- కలెక్టర్ నేతృత్వంలో కొనసాగిన ప్రక్రియ....
- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన అధికారులు...
- ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా కొనసాగిన లక్కీ డ్రా....
- భారీ పోలీసు బందోబస్తు...
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...

**మెదక్, అక్టోబర్ 27 (అక్షర కలం):-**

మద్యం దుకాణాల లైసెన్సుల జారీ కోసం సోమవారం మెదక్ బోధన్ రోడ్ లోని వెంకటేశ్వర గార్డెన్ లో లాటరీ పద్ధతిలో వైన్ షాపుల కేటాయింపునకు లక్కీ డ్రా నిర్వహించారు. కలెక్టర్ రాహుల్ రాజ్ నేతృత్వంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా సాఫీగా ఈ ప్రక్రియ కొనసాగింది. నూతన ఎక్సయిజ్ పాలసీ నియమ, నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పక్కాగా ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 49 మద్యం షాపులకు గాను మొత్తం 1420 దరఖాస్తులు దాఖలయ్యాయి. ఒక్కో షాపు వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన



వారిని ఆహ్వానిస్తూ, వారి సమక్షంలో కలెక్టర్ రాహుల్ రాజ్ లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేశారు. లక్కీ డ్రా కోసం వినియోగించిన టోకెన్ లను అందరికీ చూపిస్తూ, పారదర్శకంగా డ్రా నిర్వహించారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా లక్కీ డ్రా ప్రక్రియ ప్రారంభం నుండి చివరి వరకు ఫొటో, వీడియో చిత్రీకరణ జరిపించారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరు కావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా వెంకటేశ్వర గార్డెన్ తో పాటు పరిసర ప్రాంతాల్లోనూ కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అదనపు ఎస్పీ మహేందర్, డి.ఎస్.పి ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును పర్యవేక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు. లక్కీ డ్రాలో అదృష్టం వరించి వైన్ షాపులు కేటాయించబడిన వారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించేందుకు వీలుగా వేదిక వద్దనే అవసరమైన ఏర్పాట్లు కల్పించారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి ఇతర అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా లాటరీ ప్రక్రియ కొనసాగించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మీడియాతో మాట్లాడుతూమెదక్ జిల్లాలో మొత్తం 49 మద్యం షాపులు ఉన్నాయని మెదక్ వెంకటేశ్వర గార్డెన్లో అత్యంత పారదర్శకంగా ఫోటోగ్రఫీ వీడియోగ్రఫీ ద్వారా లక్కీ డ్రా తీయడం జరిగిందన్నారు. ఇందులోరిజర్వేషన్ ప్రాతిపదికలో భాగంగా గాను ఎస్టి -01, ఎస్సీ-06 , గౌడ కులానికి సంబంధించి-09 మొత్తం 16 షాపులు కేటాయించామన్నారు, మిగతా 33 షాపులు అన్ రిజర్వ్ కింద కేటాయించడం జరిగిందన్నారు.ఇందులో 18 షాపులకు మహిళలు లాటరీ గెలుచుకోగా, 31 షాపులకు పురుషులు దక్కించుకోవడం జరిగిందన్నారు. మద్యం టెండర్లు దక్కించుకున్న వారు డిసెంబర్ ఒకటో తేదీ నుంచి మద్యం షాపులు కేటాయించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955